THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

10 పేజీలు వెల 2 అణాలు. పోస్టీ 0-2-4.

బియ్యం. నూనె మిల్లులలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు : గిరిగారికి విజ్ఞప్తి

—3 వ పేజీ


ఆంధ్రపత్రిక

వర్తమాన సంవత్సరంలో అదనపు ఖర్చులకు అసెంబ్లీచే డబ్బు మంజూరు

—6 వ పేజీ

Regd. No. M. 5745 సంపుటం 39. సంచిక 353 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. ఆదివారము 29-3-1953

రాష్ట్రంతో హైకోర్టు కూడా ఏర్పడాలని నెహ్రూకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి



ఘూనా ఉద్యమాన్ని ఇంకా బలపరచే మార్గాలను అన్వేషించుటకై న్యూఢిల్లీ కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో మొన్న జరిగిన సభయందు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తున్న దృశ్యం.

పనిలో పనిగా దాని విభజనకు తక్షణమే పూనుకోవలసిందని అభ్యర్థన

ఆంధ్రరాష్ట్ర అవతరణ సమస్యలపై ప్రధానితో ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుని చర్చ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, మార్చి 28: ఆంధ్రప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డిగారు నిన్న ప్రధాని నెహ్రూను సందర్శించి, ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్యలపై కొంతసేపు చర్చించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణతోపాటే ప్రత్యేక ఆంధ్ర హైకోర్టును కూడా తక్షణమే స్థాపించవలసిందనీ, మద్రాసులో ఉమ్మడి హైకోర్టు వుండవలసిన అగత్యంలేదనీ ప్రధానికి సంజీవరెడ్డిగారు నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది.

పరిపాలనావ్యవస్థ విభజనతోపాటు పనిలోపనిగా, హైకోర్టు విభజనవ్యవహారానికికూడా పూనుకొని పూర్తిచేయించవలసిందని ప్రధానిని ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షుడు అభ్యర్థించినట్లు తెలియవచ్చింది.

అరగంటసేపుజరిగిన ఈ సమావేశాన్ని పురస్కరించుకొని, ప్రధానినెహ్రూ, సంజీవరెడ్డిగారిని నవ్యాంధ్రరాష్ట్ర ఆర్థిక స్థితిగతులనుగురించి ప్రశ్నించినట్లు తెలుస్తున్నది.

తిరుచ్చందూరు రైల్వే

మదరాసు, మార్చి 28 : తిరునల్వేలి తిరుచ్చందూరు రైల్వేను జిల్లాబోర్డు నుండి ఇండియా ప్రభుత్వం తీసుకుంది-ఒప్పందం ప్రకారం నష్టపరిహారం క్రింద జిల్లాబోర్డుకు రూ 81 లక్షలు నిర్ణయమైనది.

అదిలాబాద్ జిల్లా ఖనిజ సంపద

బొగ్గు, పైరెట్స్, ఇనుము లభ్యం కాగలవని ప్రజాసభలో ఉపమంత్రి మాలవీయా వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 27: అదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ఖనిజాలు దొరుకుతవని ఖనిజ పరిశోధన శాఖవారు తెల్పినట్లు "సహజసంపద – శాస్త్రీయ పరిశోధన" ఉపమంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడు ప్రజాసభలో శ్రీ మాధవరెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

బొగ్గు: తాండూరు (అసిఫాబాద్ తాలూకా), సస్తి (రాజూరా తాలూకా) లలో బొగ్గు గనులు పనిచేస్తున్నవి. ఇంకా ఉత్తరగోదావరి, తెన్నూరు గనులను ఇంకా తవ్వకం ప్రారంభించలేదు. రాజూరా తాలూకాలోని సిర్పూరు వద్దకూడా బొగ్గు లభిస్తుందని తేలింది.

[illegible]

చిన్న చిన్న హోటీ నాణాలను వుంచడానికి హైద్రాబాద్ యత్నం

సికిందరాబాదు, మార్చి 28 ; యూనియన్ ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్‌గారితో సంప్రతింపులకై హైదరాబాదు ఆర్థికమంత్రి మేల్కోటేగారు ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీవెళ్ళారు.

మరొక రెండేండ్లపాటు చిన్నహాలీ హోటీనాణెంను చలామణిలో అట్టిపెట్టి ఉంచడానికి సౌకర్యం కల్పించవలసిందిగా సంస్థాన ప్రభుత్వంవారు యూనియన్ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది. ప్రజలు కొత్తఇండియా నాణాలకు అలవాటుపడేటంతవరకూ మారకంలో ఇబ్బందులు ఏర్పడకుండటకై చిన్న నాణాలు అవసరమైనట్లు వారు భావిస్తున్నారు.

హైద్రబాద్ అసెంబ్లీ భవనంవద్దకు పెద్దపెట్టున ప్రదర్శకుల ఊరేగింపు

నిషేధాజ్ఞ ఉల్లంఘనకు 50 మంది నిర్బంధం: బెత్తం దెబ్బల ప్రయోగం

హైదరాబాదు, మార్చి 27 : నిషేధాజ్ఞను నిర్లక్ష్యం చేసి శాసనసభా భవనానికి ఊరేగింపులు తీసుకొని వెళ్ళిన కార్మికులపై పోలీసులు నేటిదినం హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో నాలుగుచోట్ల జరిపిన బెత్తం ప్రయోగాలలో 17 మంది గాయపడ్డారు.

నిషేధాజ్ఞను ఉల్లంఘించినందుకు పోలీసులు సుమారు 50 మందిని కస్టడీలోకి తీసుకొన్నారు.

ఊరేగింపు దారులను నాలుగుచోట్ల పోలీసులు అటకాయించి అడ్డగిస్తూ వచ్చారు. వారిని చెదరగొట్టడానికి కొన్నిచోట్ల బెత్తంప్రయోగం కూడా చేశారు. అయినా, ఎలాగో, సుమారు 500 మంది కార్మికులు [illegible]

ఏప్రిలు 1 వ తేదీనుంచి ఉపాధి నిధికి కరెన్సీని రద్దుచేయుడానికి నిశ్చయించిన విషయమై తమకోరికలను తెల్పుతూ స్పీకరుకు ఒక విజ్ఞప్తి

(6 వ పేజీ చూడుడు)

భద్రాచలం పెనుగడప రైలుమార్గం

న్యూఢిల్లీ, మార్చి 26 భద్రాచలంనుంచి పెనుగడపకు రైలు మార్గం నిర్మించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ మార్గం వేసినట్లయితే, రోజుకు 1300 టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరిగే అవకాశమున్నదనీ ప్రజాసభలో రైల్వే మంత్రి తెల్పారు.

(స్వ. వి)

భూగర్భ జలాశయాల సర్వే

అమెరికా ఇండియా ప్రభుత్వాల ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 27: అమెరికా ఇండియాలు నేడు రెండు ఒడంబడికలు చేసుకొన్నాయి. ఇందులో ఒకటి దేశంలోని జలాధారాల సర్వేకి సంబంధించినది. రెండోది మిడతల నిరోధానికి, వ్యవసాయకూ సంబంధించినట్టిది.

జలాధారాల సర్వేకి ఉభయ దేశాలూ 45 లక్షల డాలర్లు, 120 లక్షల రూపాయలు ఖర్చు చేస్తాయి. ఈ డబ్బుతో దేశం అంతటా అనువైనచోట 350 నూతులు తవ్విస్తారు. వీటిలో మద్రాసురాష్ట్రంలోని దక్షిణ కేంద్ర ప్రాంతంలో 50, కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతంలో 25, ఒరిస్సాలో 20, తవ్విస్తారు.

ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మార్చి 26 : [illegible] ఆంధ్ర రాష్ట్ర [illegible] ప్రకటన [illegible] రాజధాని హైకోర్టులు [illegible] ఆంధ్రమహాసభ [illegible] శ్రీరాములు [illegible]

(కిందటి [illegible] 19 వ తేదీన ఆంధ్రరాష్ట్రం గురించి ప్రధాని చేసిన ప్రకటనలోనే ఆంధ్రులు మద్రాసు నగరం వదులుకోవాలని వున్నదనీ, తాత్కాలికంగా కూడా ఆంధ్ర రాజధాని మద్రాసులో వుండరాదని తమిళులు ప్రచారం చేసినందువల్ల, ఆ నగ

(9–వ పేజీ చూడుడు.)

కంట్రోల్ ఉత్తరువుక్రింద ధాన్యం నిలవల స్వాధీనానికి ప్రభుత్వాలోచన

అసెంబ్లీలో ఆహారమంత్రి ప్రకటన

వర్తకుల ఎత్తుగడలవల్లే ధరలు పెరుగుతున్నవని ప్రభుత్వం గమనించిందట

మదరాసు, మార్చి 28 : "వర్తకుల ఎత్తుగడల మూలాన ధరలు ఎక్కువ అవుతున్నాయనే విషయాన్ని ప్రభుత్వం గమనించిందనీ ఆహార ధాన్యాల కంట్రోలు వుత్తర్వుల క్రింద నిలువను స్వాధీనం చేసుకోనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ" ఆహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు అసెంబ్లీలో చెప్పారు.

"పశ్చిమగోదావరి జిల్లాలో చౌకధర దుకాణములన్నీ మూసివేయబడినవి. ఆ దుకాణములను మూసివేసినాటికి ఆహారధాన్యములు నిల్వవుంది. [illegible]

నిన్నూ అవసరమైనచోట చౌకధర డిపోలను ఏర్పాటుచేయుటకు కలెక్టరుకు అధికారం ఇవ్వబడింది.

ప్ర : ఆంధ్రరాష్ట్రం ఏర్పడనున్నందున ఆంధ్రలో సేకరించిన ధాన్యమును అక్కడే వుంచుతున్నారా ?

స : వరుస ఎక్కువగా వుండటం వల్ల నిల్వవుంది.

'బైసికిల్ థీఫ్' ప్రదర్శన ఫలితం

అదేపక్కన కలకత్తాలో సైకిళ్ల దొంగతనం

కలకత్తా, మార్చి 28 : ప్రఖ్యాతి పొందిన ఇటాలియన్ ఫిలిం 'బైసికిల్ థీఫ్' గా ఈ నగరంలో సైకిల్, మోటారు దొంగతనాలకు కొత్త మార్గాలు చూపిందని పశ్చిమ బెంగాల్ పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరలు నిన్న తెలిపారు. అచ్చంగా ఆఫీల్మ్‌లోని నాయకుడు సైకిల్‌ను దొంగిలించినరీతిగానే ఇక్కడా దొంగిలించడం జరిగిందట. ఆచిత్రం ఇక్కడ ప్రదర్శించిన వెంటనే ఈదొంగతనాలు జరిగాయట.

అమెరికాతో ఫ్రాన్సు స్నేహ సహకారాలు

వాషింగ్టన్ చర్చల ఫలితం

వాషింగ్టన్, మార్చి 27 : [illegible]

కొరియాలో విషక్రిమి ప్రయోగారోపణ

కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొనాలనే రష్యా ప్రతిపాదనకు రాజకీయ సంఘం తిరస్కృతి

ఐక్యరాజ్య కార్యాలయం, మార్చి 27: కొరియాలో అమెరికా క్రిమియుద్ధాన్ని సాగిస్తున్నదనే ఆరోపణనుగూర్చిన చర్చలో ఉత్తరకొరియా, కమ్యూనిస్టుచైనా ప్రతినిధులనుగూడ పాల్గొననివ్వాలని కోరుతూ రష్యా ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయ కమిటీ ఈ దినం తిరస్కరించింది. రష్యా తీర్మానానుకూలంగా 15, వ్యతిరేకంగా 41 ఓట్లు వచ్చాయి.

సోవియట్ కూటమికి చెందిన 5 రాజ్యాలతోపాటు, ఆఫ్గనిస్తాన్, ఇండోనేషియా, ఇండియా, బర్మాలతో సహా రాజ్యాలుకూడా తీర్మానానికి అనుకూలంగా వోటు చేశాయి. [illegible]

వారిచేత మళ్ళీ ఆ మాట అనిపించవలసిందని సవాలు చేశారు.

[illegible]

సూయజ్‌లోని బ్రిటిష్ సేనల బేషరతు ఉపసంహరణ

బ్రిటిష్ స్టేట్ మంత్రి సెల్విన్ లాయడ్‌ను ఈజిప్టు ప్రధాని నజీబ్ కోరనున్న విషయం

కైరో, మార్చి 27 : [illegible]

[illegible]

కార్పొరేషనుకు గ్రాంటు

నగరానికి నీటిసప్లయికిగాను కార్పొరేషను నిర్వహించిన అభివృద్ధి పనుల నిమిత్తం 1953 ఫిబ్రవరి 20వ తేదీలో అంతమైన రెండు నెలలకు ప్రభుత్వం రూ 25165 మంజూరుచేసింది.

పోలీసు స్టేషనుపై దొంగలదాడి

ఆయుధాలూ, మందుగుండు సామగ్రి అపహరణ

హైదరాబాదు, మార్చి 26: బీదర్ జిల్లా నిలంగా పోలీసుస్టేషనుపైబడ సాయుధులైన బందిపోటు దొంగలు దాడిచేసి రెండు రైఫిళ్లూ, కొంత మందుగుండు సామగ్రి తస్కరించుకొని పోయినట్లు ఇవాళ ఇక్కడ అధికారవర్గాల్లో తెలియవచ్చింది.

దొంగలు డ్యూటీలో ఉన్న పోలీసును అటకాయించి, నోరు కట్టివేసి, ఆయుధశాల తలుపులు పగులగొట్టి ఆయుధాలు దోచుకు పోయినట్లు తెలిసింది.

స్వామీ రామానంద తీర్థ ప్రయాణం

సికిందరాబాదు, మార్చి 27: కాంగ్రెసు నిబంధనావళిలో చేయదలచు కొన్న మార్పులనుగురించి కాంగ్రెసు కార్యవర్గసభ్యులు తలపెట్టిన సంభాషణలలో పాల్గొనుటకై హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానంద తీర్థగారు నేడు ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు. ఏప్రిల్ 1వ తేదీకి తిరిగివస్తారు.

ఇవాళకు వేసుకొనియుండిన హైదరాబాదు ప్రదేశ్ కార్యవర్గ సమావేశం ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేయబడింది.

గూండారంలో ఘోరమైన హత్య

గొడ్డలితో భార్యను చంపినాడని రామగౌడు అరెస్టు

నిజామాబాదు, మార్చి 25: గూండారం గ్రామంలో గత ఆదివారం రాత్రి ఒక ఘోరమైన హత్య జరిగింది. రామగౌడ అనే అతడు నిద్రపోతూవున్న తన భార్య పాపమ్మను (35 ఏండ్లు) ఆకస్మికంగా గొడ్డలితో నరికి చంపివేశాడు. అంతటితో పోక అతడు అదే గొడ్డలితో తన అల్లుడు నారాయణ (22 ఏండ్లు) మీదకూడ విరుచుకుపడి అతన్ని ప్రమాదకరంగా గాయపరిచాడు.

అత్తకున్నూ, అల్లుడికిన్నీ అక్రమ సంబంధం ఉన్నట్లు రామగౌడ అనుమానించి ఈ ఘాతుకం జరిపినట్లు చెప్పుకొంటున్నారు.

నారాయణను ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అతని పరిస్థితి ప్రమాదంగా ఉంది.

పోలీసువారు పంచనామా జరిపి ఆయువతి శవాన్ని పోస్టుమార్టెం పరీక్షకు పంపించారు. రామగౌడను అరెస్టు చేశారు.

కొన్ని అనధికార తీర్మానాలు

హైదరాబాదు శాసనసభ అనుమతి నిరాకరణ

హైదరాబాదు, మార్చి 24: హైదరాబాదు శాంతిబాధ్యతల రక్షణ చట్టం రద్దు చెయ్యాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం గురించి తొలి చర్చకు సంస్థాన శాసనసభ యీవేళ నిరాకరించింది. హైదరాబాదు అబ్కారీ చట్టం సవరించాలని మరొక సభ్యుడు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం కూడా తోసివేయబడింది. కొరియాలో యుద్ధం నిలిపివేసి శాంతి సంధి చేసుకోడానికి అగ్రరాజ్యాలు సమావేశం కావాలంటూ, డి. హనుమంతరావుగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం ఉపసంహరించుకొనడానికి ఆయనకు అనుమతి ఇవ్వబడింది. (స్వ. వి.)

బొంబాయికి తేబడిన నిజామ్‌నవాబు నగలు

బొంబాయి, మార్చి 24: నిజామ్‌నవాబు నగలలో అయిదవ కోటా యీవేళ ప్రత్యేక విమానంలో యిక్కడికి తీసుకువచ్చారు. అని ఇక్కడికి చేరిన వెంటనే వాటిని నగరంలో ప్రత్యేక బొక్కసంలో భద్రం చేశారు. నిజామ్‌నవాబు ఆర్థిక సలహాదారు కూడా ఆ నగలతో ఇక్కడికి వచ్చారు. ఇదేవిధంగా ఇంతవరకు నాలుగుసార్లు నిజామ్ నవాబు నగలు ఇక్కడికి చేరవేయబడినవని ఈ సందర్భంలో ఆయన అన్నారు. ఇప్పటికిక్కడికి తీసుకు రాబడిన నగల విలువ చెప్పడానికి ఆయన నిరాకరించారు. అయినా వాటి విలువ కొన్ని కోట్ల వరకూ వుంటుందని బొంబాయిలో అనుకొంటున్నారు. నిజామ్ నవాబు తన నగలతో తన కుటుంబానికొక నిధి ఏర్పాటు చేశారు. పి. టి. ఐ.

సుల్తాన్‌బజారు తెలుగు లైబ్రరీ కార్య నిర్వాహక వర్గం

హైదరాబాదు, మార్చి 24: సుల్తాన్‌బజారు తెలుగు లైబ్రరీ సంఘపు సర్వసభ్య సమావేశం గత శనివారం నాడు రామప్పగారి అధ్యక్షతను జరిగింది. వి. యన్. నరసింహారావుగారిని అధ్యక్షులుగానూ, యం. రామప్ప, డాక్టరు పి. వి. రమణయ్య గార్లను ఉపాధ్యక్షులుగానూ, ... కార్యదర్శిగానూ, ఎ. ... గారిని ... ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

వీరారురాకుమారుని నివాస భవనానికి రు 3500లు అద్దె

హైదరాబాదు ముఖ్యమంత్రి ప్రకటన: సప్లిమెంటరీ గ్రాంట్లకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, మార్చి 26: ప్రజాస్వామిక సుస్థాపితమూర్తింపేత ప్రజాసామాన్యానికి తిండిబట్టల సమస్య తీర్చడమే పనికాదని కళా, సంస్కృతులను ఆదరించవలసినదని రామకృష్ణరావుగారు హైదరాబాదు శాసన సభలో నేడు ఉద్ఘాటించారు.

1952-53 సంవత్సరపు సప్లిమెంటరీ గ్రాంట్ల డిమాండుపై చర్చలకు సమాధానమిచ్చేటప్పుడు ఈ ప్రస్తావన వచ్చింది.

'షి. కార్ ఘర్' సిబ్బంది పెంపకానికి కేటాయించిన రూ 22,500 ల మొత్తాన్ని తగ్గించమంటూ ఒక సభ్యుడు తీర్మానం ప్రతిపాదించాడు. ప్రతిపక్షంవారు తనను అలా భావించినాసరే, భావించకపోయినాసరే తాను ప్రజాస్వామిక వాదినేనని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజాస్వామిక దేశాలలో ఆటవిక జంతువుల శరణ స్థానాలకు ఎక్కువ ప్రాముఖ్యమివ్వడం రూఢ విషయమనీ, ప్రజాస్వామికంలో ఇట్టివిభూతి పనుకోవడం భ్రమ అనీ, పంచవర్ష ప్రణాళికలో కూడ ఇట్టి ఆటవిక జంతు శరణ స్థానాల ప్రస్తావన కలదనీ, కళలు, సంస్కృతి, వస్తురాల ఆదరణమానుకోవడం మూర్ఖత్వమనీ ఆయన అన్నారు.

వీరారు రాకుమారునికు అద్దె

వీరారు రాకుమారుని నివాస భవనమైన 'శెల్లావిస్తా' కు ప్రభుత్వంవారు నెలకు రూ. 3500 అద్దె నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి నేటి శాసనసభలో వెల్లడించారు. అధివసం ప్రభుత్వానికి చెందినవదనీ, దానిమీద ఇంతవరకూ అద్దె వసూలుచేయ లేదనీ, కాని ప్రజాప్రభుత్వం ఏర్పడ్డతర్వాత దీనిసంగతి ఆలోచింపబడిందనీ, ఇప్పటినుండి ఈ అద్దె జనకనుంచీ వసూలు చేయబడుతుందనీకూడ ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన రూ. 19,95,922 ల సప్లిమెంటరీ గ్రాంట్ల డిమాండులను సభవారు ఆమోదించారు. 11 కోతతీర్మానాలు వచ్చాయి కాని అందులో 7 దరిమిలాను ఉపసంహరించుకున్నారు. మిగిలిన నాలుగూ వోటింగులో వీగిపోయాయి.

మంత్రి చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన రూ. 26,77,785 ల సప్లిమెంటరీ గ్రాంట్ల డిమాండును కూడ సభవారు ఆమోదించారు. ఒకేఒక కోతతీర్మానం వచ్చిందికాని అదిన్నీ వోటింగులో వీగిపోయింది.

రాజప్రముఖుడు ఇచ్చిన పరిహార ద్రవ్యానికి సభవారి లాంఛనప్రాయ ఆమోదంకోసం ఒక డిమాండు సభలో తెస్తాననీ, అకౌంటెంటు జనరల్ లెక్కలు సలహా యిచ్చారనీ, 1953-54 మొత్తానికి సభవారి ఆమోదంకోరే డిమాండు ఈనెల 30వ తేదీనాడు సభలో రాగలదనీ రామకృష్ణరావుగారు నేటి సమావేశంలో తెలియజేశారు.

సభలో గొల్లుమని నవ్వులు

హోంమంత్రి బిందూగారికి తుపాకీతో గురిపెట్టడం తెలియకపోయినా తన రాజకీయ ప్రతిపక్షులను పట్టుకోవడం ఎలాగో ఆయనకు బాగా తెలుసునని ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేటి సమావేశంలో ఉద్ఘాటించినప్పుడు సభవారంతా గొల్లున నవ్వారు. 'షి కార్ ఘర్' కు గ్రాంటుపై చర్చజరిగే సందర్భంలో హోంమంత్రిగారికి గురిపెట్టడం తెలుసునా అని ప్రతిపక్ష నాయకుడు, దేశపాండేగారు ఒక ప్రశ్న వేశారు. అందుకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కనీసం తుపాకి పట్టుకోవడమైనా తన సహచరుల్లో ఎంతమందికి తెలుసునో చెప్పలేమని, అసలు తనుకూడా గురిపెట్టడం తెలియదని ఆయన తెలియజేశారు. సభ మళ్ళీ నవ్వులతో ప్రతిధ్వనించింది.

హైద్రాబాదులో ఇరాన్ రాజు సోదరుడు

సికిందరాబాదు, మార్చి 25: ఇరాన్ రాజా సోదరుడు అబ్దుల్ రెజా రీజా రాకుమారుడూ, ఆయనభార్యా ఇవాళ ఉదయం బెంగుళూరు నుంచి ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు, సంస్థాన పలహాదారు శ్రీ యం. కె. వెల్లోడి ప్రభృతులు విమానాశ్రయంలో వారికి స్వాగతమిచ్చారు. ఇరానీయులు కొందరు పూలమాలలువేసి వారిని గౌరవించారు. రాకుమారుడు ప్రభుత్వ అతిథులుగా 'లేక్ వ్యూ' అతిథిభవనంలో బస చేశారు. ఇరానీయులు ఇక్కడికి వెళ్లి వారికొక స్వాగతపత్రం సమర్పించారు.

నిజాంగారు వారికి రాత్రి విందు చేసేటటువంటి ఏర్పాటు. వారు నిజాం రాకుమారుని ఆతిథ్యాన్ని, ముఖ్యమంత్రి ఆతిథ్యాన్ని కూడ స్వీకరిస్తారు.

మదరాసు, మార్చి 27: ... ఆ సెషన్స్ ... బొంబాయినుంచి తిలవబడ్డారు.

అఖిలభారత గ్రంథాలయ మహాసభ

హైదరాబాదులో మే 31 న సమావేశం

హైదరాబాదు, మార్చి 25: పదివ అఖిల భారత గ్రంథాలయ మహాసభ హైదరాబాదులో మే నెల 31వ తేదీ నుంచి జూను 4వ తేదీదాకా జరుగుతుంది. ఉస్మానియా వైస్‌ఛాన్సలరు డాక్టరు యస్. భగవంతంగారి అధ్యక్షతను ఆహ్వాన సంఘంకూడ ఏర్పడింది. జపులపల్లి రామానుజరావు, యన్. వరోత్తమరెడ్డి గార్లు దానికి కార్యదర్శులు. ఏను మంది సభ్యులతో కూడిన ఈ సంఘంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావుగార్లుకూడ ఉన్నారు.

నెహ్రూ-జయప్రకాశ్ చర్చల వైఫల్యం

బ్రిటిష్ కార్మికపక్ష సభ్యుల విచారం

లండన్, మార్చి 26: కాంగ్రెసు ప్రజాసోషలిస్టుపార్టీలకు ఆశయాలలో చాలా పోలికవుందనీ ఉభయపార్టీల మధ్య సహకారాన్ని నెలకొల్పే విషయమై జయప్రకాశ్ నారాయణ్ నెహ్రూలకు జరిగిన సంప్రతింపులు విఫలంకావటం శోచనీయం అనీ, బ్రిటిషు లేబర్ పార్టీ సభ్యులు కొందరు ఈ వేళ వ్యాఖ్యానం చేశారు. లేబర్ పార్టీ అంతర్జాతీయశాఖ కార్యదర్శి పాల్ రోమాత్రం ఇలాంటి విషయాలు ఎవరికివారే నిర్ణయించుకోవలసి వుంటుందనీ జయప్రకాశ్ గారినిర్ణయంలో తప్పెమీ లేదనే తన అభిప్రాయమనీ అన్నారు.

ఫ్రాన్సుకు అమెరికా సైనిక సహాయం

సంప్రతింపులకై ఫ్రెంచి ప్రధాని అమెరికా ఆగమనం

న్యూయార్కు, మార్చి 25: ఇండోచైనా, ఫ్రాన్సులకు అమెరికా సైనిక, ఆర్థిక సహాయం విషయమై అమెరికా ప్రభుత్వంతో సంప్రతించేందుకు ఫ్రెంచి ప్రధానిరీనీ మేయర్ నేడిక్కడికి వచ్చారు. ఈయనతో విజ్ఞాన, కోశాంగ మంత్రులు కూడా వచ్చారు. వీరందరిని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ స్వంత విమానంలో ఇక్కడ్నించి వాషింగ్టన్ తీసుకువెళ్లారు.

దూరప్రాచ్యంలో కమ్యూనిజంపై ధ్వజం

జనరల్ క్లార్క్ మార్క్ హెచ్చరిక

ఫార్మోజా, మార్చి 26: దూరప్రాచ్యంలో కమ్యూనిజాన్ని అరికట్టడానికి సర్వకమ్యూనిస్టు వ్యతిరేక శక్తులను సమాహారపరచవలసివున్నదని సమితి సుప్రీం కమాండరు జనరల్ మార్క్ క్లార్క్ నేడిచ్చట వ్యక్తం చేసారు.

ఛాంగ్‌కైషేక్‌తో సమాలోచనల నిమిత్తం ఆయన విన్న ఇక్కడకు వచ్చారు.

నేపాలు రాజకీయ ప్రతిష్టంభన

సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిరాలా హెచ్చరిక

పాట్నా, మార్చి 26: దేశంలో వర్తమాన రాజకీయపరిస్థితి యిలాగే కొనసాగినట్లయితే నేపాలులో అడ్వైజర్ల పరిపాలనను అంతమొందించి బానిస్తానే శాశ్వతాయుత ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుటకు దొర్జన్య పోరాటం ప్రారంభం కాగలదని నేపాలీకాంగ్రెసు అధ్యక్షుడు విశ్వేశ్వర ప్రసాద్ కోయిరాలాగారు ఇవాళ ఇక్కడ చెప్పారు. పరిస్థితి చాలా క్లిష్టంగావున్నదనీ, చివరకు దేశం త్యాగ పోరాటాలదారి త్రొక్కక తప్పదని నేపాలీకాంగ్రెస్ కార్యవర్గం బాగా గ్రహించిందని కూడ ఆయన చెప్పారు.

"నేపాలులో శాంతి భద్రతలు స్థితులు చాలా చెడిపోయాయి. కొంతకాల ప్రాంతీయుల సమ్మెలకు సమక్షం ఉన్నారు. పోలీసులు ప్రభుత్వానికి తిరగబడి ప్రదర్శనలు సాగిస్తున్నారు. పరిపాలనలో అవినీతి పలితోయింది. ఈ విషయపరిస్థితి తప్పించడానికి అడ్వైజర్ల పరిపాలనాలయ ప్రజాప్రభుత్వ స్థాపనయొక్క 'టే మార్గం' అని ఆయన స్పష్టపరిచారు.

జమ్ములో ప్రజాపరిషత్తు ఉద్యమం

ప్రజాసోషలిస్టు పార్టీ తీర్మానం

బొంబాయి, మార్చి 26: జమ్ములో ప్రజాపరిషత్తు సాగిస్తున్న ఉద్యమాన్ని గురించి ప్రజాసోషలిస్టుపార్టీ చాలా ఆందోళన చెందుతున్నట్లు, ఆపార్టీ కార్యవర్గం నేడొక తీర్మానంలో వ్యక్తం చేసింది.

ఆ పరిషత్తు ఆ ఉద్యమాన్ని తక్షణమే విరమించాలనీ, ప్రభుత్వం నిర్బంధితులను విడుదలచేయాలనీ కార్యవర్గం హెచ్చరిక చేసింది.

ప్రజాపరిషత్తు ఉద్యమం మతసంబంధ అనే కారణంతో, ఆపరిషత్తు నిరాదరణవల్ల జమ్ములోని ప్రజాసామాన్యంయొక్క ఆర్థిక స్థితిగతుల రీత్యా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించరాదనీ, ప్రభుత్వం ముందు ఆర్థిక సమస్యలను పరిష్కరించాలనీ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

జమ్ముకు స్వయం పరిపాలనాధికారం యిచ్చే విషయమై, పరిస్థితులు కుదుటపడ్డ తర్వాత మెల్లిగా ఆలోచించవచ్చునని కార్యవర్గం సూచించింది.

హైకోర్టు జడ్జీలకు సారాయి పర్మిట్లు

బొంబాయి శాసనసభలో మద్యనిషేధ మంత్రి వివరణ

బొంబాయి, మార్చి 26: రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధం అమలుకు వచ్చినప్పటికీ బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులకు ఆరోగ్య కారణాలకని సారాయి పర్మిట్లు ఇవ్వబడినట్లు మద్యనిషేధమంత్రి జీవరాజ మెహతాగారు నేడు రాష్ట్రశాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. ఈపర్మిట్లు పొందిన వారిలో ప్రధాన న్యాయమూర్తి కూడా ఒకరని చెప్పారు.

పగలురాజకుమారుడు రాత్రి గజదొంగ

బొంబాయిలో ఒక విచిత్రవ్యక్తి పట్టివేత

బొంబాయి, మార్చి 26: పగలల్లా రాజకుమారుడివలె తిరుగుతూ, రాత్రి వేళల్లో రాటుదేరిన దొంగగా వ్యవహరించే ఒక వ్యక్తిని బొంబాయి పోలీసులు నేడు ఒక ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఎదుట హాజరు పరిచారు.

ఈ 'రాజకుమారుని' అసలు పేరు అబ్దుల్ కరీంఅబీబుల్లా అనీ, కాని అతడు 'హెచ్. ఇ. రాణా' అని చెప్పు కొంటూ వచ్చాడనీ పోలీసులు చెప్పారు.

ఈ 'రాజకుమారుడు' నగరంలోని నాణ్యపు హోటళ్లలో ఒకదానియందు గత రాత్రి అరెస్టయినాడు. అతడు బసచేస్తూ వచ్చిన గదిలో వజ్రాల ఉంగరాలూ గడియారాలూ, కామెరాలూ వగైరా చాలా వస్తువులు పోలీసులకు దొరికాయి.

పెద్ద యోగిననీ, చాలా పుస్తకాలు వ్రాసిన మహారచయితననీ చెప్పుకొని ఉన్నత వర్గాల్లో చొరవగా చేరి తిరుగుతూ పగటిపూట మెల్లగా ధనవంతులైన 'మిత్రుల' యిండ్లలో ప్రవేశం కల్పించుకొని రాత్రి అహ్వానరికి 'అమిత్రుడు' గా తయారై తిన్న యింటికే చేటు తెస్తూ వచ్చినట్లు పోలీసులు తెలియజేశారు. కన్నాలు వేయడంలోనూ, గోడలు దూకడంలోనూ ఈయన ఆరితేరినవాడట. మద్రాసు, ఢిల్లీ, బెంగుళూరు, పూనాలలో ఆరుమార్లు శిక్ష పొందిన అనుభవజ్ఞుడట, ఈ 'రాజకుమారుడు' దొంగిలించి అమ్మివేసిన బాపతు రూ. 50,000 ల సొత్తుకూడ దొరికిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ దొంగసొత్తులను అమ్మివేయడంలో ఈయనకు ఆసరాగా ఉంటూవచ్చిన మరొక అపానిధికూడ-షేక్ అబ్దుల్ సుశేనాకా-పోలీసులు హాజరు పరిచారు.

మేజస్ట్రేటు ఇద్దరినీ రిమాండులో పెట్టించారు.

బళ్లారి విభజనకై బొంబాయి యం. యల్. ఏ. ల నిరసన

బొంబాయి, మార్చి 26: ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సందర్భంలో బళ్లారి జిల్లాను ఛిన్నాభిన్నం చేసినందుకు బొంబాయి శాసనసభలో కర్ణాటక కాంగ్రెసు సభ్యులు ఆక్షేపణను వెల్లడించారు.

ఈ నిర్ణయం మూలాన కర్ణాటకంలో వారి మనోభావాలు ఎంతగా దెబ్బతిన్నవని ... ప్రధాని నెహ్రూకు పంపిన తంతిలో విస్పష్టంగా తెలియజేశారు. మిగిలిన లోపలి కార్యాలయ సంగతి గట్టిగా చెప్పి వేసినవారు బళ్ళారితాలూకా సంగతి మాత్రం ఎందుకు అనిశ్చితంగా వదిలివేశారో బోధపడటం లేదని కూడా వారన్నారు. ఈ తంతికలు పదిటి కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షునికి కూడా పంపించారు.

బళ్లారి విషయమై నెహ్రూ ప్రకటన చాలా నిర్లక్ష్యంగానూ, అన్యాయంగానూ, నిరంకుశంగానూ ఉన్నట్లు ...

పెప్సూలో అధ్యక్ష పాలన ఏర్పాటు

స్టేట్స్ కౌన్సిలు ఆమోదం: హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26: పెప్సులో పరిపాలనాధికారాన్ని రాష్ట్రపతి ప్రభుత్వం చేతులలోనుంచి తాను స్వాధీనపరచుకుంటూ అధ్యక్షుడు మార్చి 4 వ తేదీన జారీచేసిన ప్రకటనను రాజ్యసభ ఈ వేళ ఆమోదించింది. ఈ ఆమోద తీర్మానానికి వ్యతిరేకంగా వచ్చిన రెండు సవరణలూ వీగిపోయాయి.

రెండురోజులుగా ఈ విషయమై జరుగుతున్న చర్చను ఉపసంహరిస్తూ, హోం మంత్రి డా॥ కట్జు, పెప్సులో ఈసారి జరిగే ఎన్నికలలో ఎట్టి అక్రమాలుగాని జరగకుండా తాను చూస్తానని హామీ యిచ్చారు. ఎన్నికలను మార్చి ఆయావర్గాలే కాదు. ఏ ఒక్క వ్యక్తికూడా ఫిర్యాదుచేసే పరిస్థితిని రానివ్వనని ఆయన నొక్కి చెప్పారు. పెప్సు రాష్ట్రంలోవంటి పరిస్థితులు ఏ యితర రాష్ట్రంలో ఏర్పడ్డా, ఆయితర రాష్ట్రంలో పరిపాలనను సాగిస్తున్నది కాంగ్రెసు ప్రభుత్వమే అయినా, అధ్యక్షుని పరిపాలనను ప్రవేశ పెట్టడానికి కేంద్రప్రభుత్వం ఎంతమాత్రం వెనుదీయదని స్పష్టం చేశారు.

"అధ్యక్షుని పరిపాలనవల్ల, పెప్సు రాష్ట్ర ప్రజలకు తమ యింటిని తాము చక్కదిద్దుకోవడానికి చక్కని అవకాశం లభించింది. రాష్ట్రంలో పరిస్థితులు కుదుటపడిన వెంటనే ఎన్నికలు జరపాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

రాజప్రముఖ్ లను రద్దు చెయ్యాలని కొందరు సభ్యులు చేసిన సూచనలకు సమాధానమిస్తూ, మన రాజ్యాంగ నిర్మాతలు ఏ తరగతి రాష్ట్రాలను పూరికే అనాలోచితంగా ఏర్పాటు చేయలేదనీ, ఒక్క రాజప్రముఖ్ లను నియమించే పద్ధతిలో తప్ప తక్కిన అన్ని విషయాలలోను ఏ తరగతి రాష్ట్రాలు ఎంతో బి తరగతి రాష్ట్రాలూ అంతేననీ, స్పష్టం చేశారు. గవర్నర్లవలెనే రాజప్రముఖ్ లు కూడా మంత్రివర్గం సలహాలను పాటించి ప్రవర్తించాలి; పెప్సులో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నదంటే అక్కడ రాజ్యాంగం సరిగా అమలుజరప బడడం లేదనే అర్థం; రాజ్యాంగానికి భంగకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు అధ్యక్షుడు పరిపాలనను స్వాధీన పరుచుకోవటం కన్నా మార్గాంతరం లేదు."

అంతకుపూర్వం చర్చలో 11 మంది సభ్యులు పాల్గొన్నారు.

సత్యప్రియ బెనర్జీగారు (ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్ట్-పశ్చిమబెంగాలు) మాట్లాడుతూ, పెప్సులో రాజ్యాంగబద్ధమైన పరిపాలనను పునఃస్థాపించడం కన్నా ఉపఎన్నికలు జరిపితే, ప్రజాస్వామ్య విహితంగా వుంటేదని అన్నారు.

హరీశ్ చంద్ర మాథుర్ గారు (రాజస్థాన్) ప్రస్తుత పరిస్థితులలో అధ్యక్షుడు అవలంబించిన దానికంటే ఉత్తమమైన మార్గం మరొకటి లేదని అన్నారు.

సురేంద్ర మహంతీగారు (గణతంత్ర పరిషత్తు-ఒరిస్సా) తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, సౌరాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యభారత్ లలో కన్నా పెప్సులో పరిస్థితులు చెడిపోయింది ఏమీ లేదనీ, పెప్సు విషయంలో ప్రభుత్వం న్యాయంగా ప్రవర్తించలేదనీ, విమర్శించారు. తక్కిన కాంగ్రెసు సభ్యులంతా తీర్మానాన్ని బలపరచారు.

అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.

పెప్సు మాజీ ముఖ్యమంత్రి సర్దార్ గ్యాన్‌సింగ్ రారేవాలాగారు నిన్న యివాళ పెప్సుగురించి జరిగిన ఈ చర్చ అంతా ప్రేక్షకుల గాలరీలో కూర్చొని అద్యంతం సావధానంగా విన్నారు.

దక్షిణాదిన రైళ్ళ ఆలస్యం వివరాలు

రైల్వే ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 26: బెంగుళూరు-గుంటకల్లు ప్యాసింజర్, 1 ఏప్రిల్ 52 నుంచి 1 మార్చి 53 వరకు 391 పర్యాయాలు ఆలస్యంగా వచ్చిందని-ఇదేవిధంగా మద్రాసు బొంబాయి ఎక్స్‌ప్రెస్ 12 మార్లు, బొంబాయి మదరాసు మెయిలు 88 మార్లు గుంటకల్లు నుంచి సకాలంలో బయలుదేరలేదని-రైల్వే ఉపమంత్రి శ్రీ అలగేశన్ నేడు ప్రజాసభలో శ్రీ కె. యస్. రాఘవాచారికి తెల్పారు. బండ్లను సరిగా నడపమని, ఇంజనులకు అవసరమైన నీటి సదుపాయాలు కల్పించమని దక్షిణ రైల్వేవారికి తెల్పామనికూడా మంత్రి చెప్పారు.

అఖిల కర్ణాటక ఏకీకరణ సంఘ కార్యదర్శి వి. బి. రామచంద్రరావుగారు తెలిపారు.

నెహ్రూ ప్రకటన తమ పోలికకే ప్రమాదకరమైనట్లు బొంబాయి డిప్యూటీ స్పీకరు యస్. ఆర్. కాంతిగారు చెప్పారు.

అదోని, ఆలూరు, రాయదుర్గం, బళ్ళారితాలూకాల విషయమై ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన కర్ణాటకులకు తీవ్ర నిరాశ కలిగించిందని ఎ. కె. దొడ్డమేటి (యం. యల్. ఏ.) గారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

చక్కెర, బెల్లం ఎగుమతి నిషేధం

ధరలు తగ్గించడానికని ప్రజాసభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26: చక్కెర, బెల్లం ధరలు హెచ్చుతున్నట్లు ఇదివరలో కనవచ్చినందున ఆ రెంటినీ ఎగుమతి చేయరాదని నిషేధించడమైనదని భారత వ్యవసాయమంత్రి డా॥ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడు ప్రజాసభలో తెలిపారు.

వాణిజ్యమంత్రి నేడు, కొబ్బరిపీచు పరిశ్రమకు సహాయార్థం ఒక స్టాట్యూటరీ బోర్డును నెలకొల్పు నుద్దేశించే బిల్లును ప్రతిపాదించారు.

అస్సాంలోని ఖాసీ గుట్టలలో ప్రపంచంలో కల్లా విస్తారమైన సిల్లిమనైట్ ఖనిజం వున్నట్లు తెలిసిందని సహజ సంపదలశాఖ డిప్యూటీ మంత్రి చెప్పారు. దీనికి చాలా గిరాకీ వున్నదన్నారు. భారతదేశ చరిత్ర పునః రచనకు చర్య తీసుకొంటున్నారా అన్న ప్రశ్నకు లేదని సమాధానమిచ్చారు.

ఫాక్టరీ ప్రమాదాలు

1951లో 'ఎ' రాష్ట్రాలలోని వివిధ ఫాక్టరీలలో 360 మంది కార్మికులు ప్రమాదాలకు లోనై మరణించారనీ, గాయపడినవారు 109,974 మంది అనీ కార్మికశాఖ డిప్యూటీ మంత్రి తెలిపారు.

రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి రైల్వే కోచీల నిర్మాణానికిగాను రు. 61.87 లక్షలు స్విట్జర్లాండులోని ఒకకంపెనీకి ఆర్డర్లు ఇచ్చారనీ, వీటిలో 60 కోచీలు వచ్చాయని, పెరంబూరులో కోచీల నిర్మాణం జరుగుతున్నందున ఈ ఆర్డరు మార్చేందుకు యత్నం జరుగుతున్నదనీ చెప్పారు.

ముతక ధాన్యాలను రాష్ట్రంలో ఒక చోటినుంచి మరొక చోటికి రవాణా చేయడంపై నిషేధం రద్దుచేసిన మీదట మిగులు రాష్ట్రాలనుంచి వాటి కొనుగోలు కేంద్రం ఆధ్వర్యాన జరగాలని నిశ్చయింపబడిందనీ, వాటిని సేకరించటానికి మిగులు రాష్ట్రాలు మొదట అంగీకరించినా ఒక్క రాష్ట్రంలో మాత్రమే పని జరిగిందని ఆహారమంత్రి కిద్వాయి తెలిపారు.

జైలులో ఖైదీ మృతి

రాజ్యసభలో ప్రశ్నల పరంపర

న్యూఢిల్లీ, మార్చి 26: త్రిపురాలో జైలులో మరణించిన కలాచంద్ సింహా అనే ఒక అండర్ ట్రయల్ ఖైదీని గూర్చి రాజ్యసభలో ఈ వేళ అనేక ప్రశ్నలు వేయబడినవి; హోంమంత్రి కట్జు ఆ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఈ ఖైదీ హైజాక్ అనుపత్రిలో 1952 డిసెంబరు 5 వ తేదీన మరణించాడనీ, ఖైదీ తనను విచారణకు పంపమని ఎన్నిమార్లు అడిగినా ప్రభుత్వం నిరాకరిస్తూ వచ్చిందన్న ఆరోపణ అయథార్థమనీ, అన్నారు. ఈకలాచంద్ సింహా ఒక మనిషిని అపహరించుకొని పోయిన నేరానికి అరెస్టు చేయబడ్డాడు. ఇతను రాజకీయఖైదీ కాదు. ఖైదీ జబ్బులో వుంటే బంధువులను ఎవర్నీ వచ్చి చూడనివ్వలేదనే ఆరోపణ కూడా అయథార్థమే.

ఖైదీ అంత్యక్రియలను బంధువులే నిర్వర్తించారు. ఖైదీని జైలులో పెట్టి 8 ఏండ్లు అయిందా అన్న ప్రశ్నను, కట్జుగారు దానికి వెంటనే సమాధానం చెప్పలేననీ, నోటీసు కావాలనీ, అన్నారు.

కేంద్రానికి ఒరియాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 26: కొన్ని వివాదగ్రస్త ప్రాంతాలను అవతరించనున్న ఆంధ్రరాష్ట్రంలో కలిపినందుకు నిరసిస్తూ ఆంధ్రజిల్లాలలోని ఒరియాల నుంచి భారతప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి వచ్చినట్లు డిప్యూటీ హోంమంత్రి బి. ఎన్. దతార్ గారు నేడు స్టేట్ కౌన్సిలులో ద్వివేదీగారి ప్రశ్నకిచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు.

ధారాళంగా శిస్తు రెమిషన్ల మంజూరు

కౌన్సిలులో ఆర్థికమంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 26: కృష్ణ గుంటూరు జిల్లాలలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం రైతులకు శిస్తు రెమిషన్లు ఇవ్వబడుతున్నాయని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు కౌన్సిలులో తెలియజేశారు. కొన్ని తాలూకాలలో శిస్తు పూర్తిగా మాఫీ చేయబడుతున్నదని, మరికొన్నింటిలో శిస్తు తగ్గించబడుతున్నదని వారు తెలియజేశారు.

పట్టిసీమంటూ గ్రామాల చర్చకు ఆర్థికమంత్రి సమాధానం చెబుతూ ...

గుంటూరుకు మంచినీటి సప్లయి

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 27: నరసింహారావు, నాయకుల గోపాల కృష్ణయ్య, ... మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారి గారిని కలుసుకొని గుంటూరుకు మంచినీటి సప్లయి చేసే విషయం మాట్లాడినారు. ... కనీసం 24 తారీఖు ముందు ... నీటి సమస్య పరిష్కరించాలన్నారు.

ముఖ్యమంత్రి సావధానంగా విచారిస్తామన్నారు.

పొగాకుపై అమ్మకం పన్ను

మదరాసు, మార్చి 26: పొగాకు మీద అమ్మకంపన్ను వేయుటం విరమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ సిన్నముసిని శ్రీరామచంద్రరావు యం. ఎల్. ఎ. (కోవ్వూరు) ఒక ప్రకటన చేశారు.

"వెంటనే ప్రజాసంఘాలు, ప్రజా సేవకులు ...

రాష్ట్రంలో ప్రజారోగ్యం

మదరాసు, మార్చి 26: రాష్ట్రంలో మార్చి 14 తేదీతో అంతమైన వారంలో ... 1966 ...





భారత కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు పుయ్యూరులోని అనుసుమల్లి గోపాలకృష్ణయ్య పాలిటెక్నిక్ స్కూలును క్రిందటి మంగళవారం సందర్శించినప్పటి ఫోటో.

ప్రజాపార్టీ సభ్యత్వం

శాసనసభ్యుని ప్రకటన

మద్రాసు, మార్చి 26: శ్రీ కె. రామయ్యచౌదరి ఇల్లా వ్రాస్తున్నారు. "నేను ప్రజాపార్టీ తరఫున మద్రాసు అసెంబ్లీకి ఎన్నికోబడితిని. ప్రజా సోషలిస్టుల కలయిక ఇటీవల జరిగింది. ప్రజా సోషలిస్టులలో చేరు విషయమై నా తాలూకా ఓటర్లు సమావేశము నిర్ణయించవలసి వున్నది. ఈ లోపల నేను ప్రజాపార్టీ శాసన సభ్యునిగా వుండుటే ధర్మమని భావిస్తున్నాను. ఈ నా అభిప్రాయమును, నేను కాంగ్రెసులోనో, యింకే యితర పార్టీలోనో చేరుటకు ప్రజాపార్టీలో వున్నానని ఎవరూ భావించరాదు."

కమ్యూనిటీ ప్రాజెక్టుల పట్ల విద్యార్థుల శ్రద్ధ

బియ్యం, నూనెమిల్లులలో పని చేసే కార్మికులకు కనీస వేతనాలు

గిరిగారికి విజయవాడలో విజ్ఞాపనలు

(స్వంత విలేఖరి)

విజయవాడ, మార్చి 25: భారత కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి గారు నిన్న యిక్కడికి వచ్చిన సందర్భంలో విజయవాడ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియను తరఫున అధ్యక్షుడు శ్రీ రెడ్డిపల్లి సూర్యనారాయణ, కార్యదర్శి శ్రీ ఆకులరాములు తదితరులు వారిని కలుసుకొని ఫ్యాక్టరీ కార్మికుల కష్టములను వివరిస్తూ ఒక విజ్ఞాపన సమర్పించారు.

... పరిశ్రమలలోను ఈ కంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పటకు ప్రయత్నమైన శాసనం చెయ్యాలని కొంతవరకు పేరికి మిగతా కార్మికులకన్న జీతం, తగిన వసతులు కల్పించాలని వారు కోరారు.

కార్మికులందరికి గృహవసతి కల్పించాలని, కల్పించబడే వరకు వారికి యింటి అద్దె అలవెన్సు యిప్పించాలని అందరికి యిళ్ళుకట్టించుటకు వీలుగా కావలసిన సొమ్మును కేంద్ర ప్రభుత్వం ...

వరంగల్లులో గిరిగారు

భూదాన యజ్ఞం

భద్రాచల శ్రీరామనవమి ఉత్సవాలు

వైభవంగా జరిగినవి

భద్రాచలం, మార్చి 25: శ్రీరామనవమి ఉత్సవాలు ఈ యేడు కడు వైభవంగా జరిగినవి. సుమారు 20 వేల మంది యాత్రికులు వచ్చారు. నవమినాడు అపరాహ్ణం 12 గంటలకు కళ్యాణం జరిగినది. అనేకవ్యయ ప్రయాసల కోర్చి స్థానిక ఆరోగ్యశాఖవారు ఈ యేడు యాత్రికులకు మంచినీళ్ళు సప్లయి చేయించారు.

జిల్లా ఆరోగ్యశాఖాధికారి తిల్లయ్య ... ఈ విషయంలో చేసిన కృషి ప్రశంసనీయం. మద్రాసు ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు గారు స్వయంగా ఈ యేడు ఉత్సవాల సందర్భంలో జరిగిన నీటిసప్లయి ఏర్పాట్లను ఆజమాయిషీ చేశారు. ఈ యేడు ఈ వుద్యమాల సందర్భంలో గమనించదగ్గ మరొక ముఖ్యవిషయం ఏమిటంటే ...

గుంటూరులో శ్రీరామనవమి ఉత్సవాలు

తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం

ప్రథమవార్షికోత్సవం

తాడేపల్లిగూడెం మార్చి 26: ఇటీవల ఇక్కడ జరిగిన తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం ప్రథమవార్షికోత్సవంలో పాట్రి శ్రీ రాములు గారికి శ్రోతలు అర్పించుచూ ఒక తీర్మానం చేశారు. క్రొత్త సంవత్సరానికి శ్రీయుతులు వి. సత్యనారాయణ, పులవర్తి పుల్లయ్య, ... గారలను అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా మామిడి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ... గారలు మరి 20 మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికయినారు. కార్యదర్శి సమర్పించిన ఆయవ్యయ నివేదిక నామోదించారు. ...

... గత సంవత్సరం సంఘ కార్యకలాపాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు. తదనంతరం వీరభద్రరావుగారు ప్రసంగిస్తూ ఒక్క సంవత్సరంలో యీ సంఘం చేసిన కృషిని ప్రశంసించారు. ...

... బహూకరించి సత్కరించారు. స్వ. వి.

పడుపువృత్తిని అరికట్టే యత్నం

పార్లమెంటు సభ్యురాండ్ర ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 27 : ప్రజా సభ సభ్యులు 10 మంది అధికంగా స్త్రీలు, త్వరలో పడుపువృత్తిని అరికట్టేందుకు స్త్రీల, పిల్లల సంస్థలకు లైసెన్సులిచ్చే ఏర్పాటు చేసేందుకు రెండుబిల్లులను ప్రతిపాదిస్తారని రామేశ్వరి నెహ్రూ నెడొక ప్రకటన చేశారు. వీటికి ప్రజల సంపూర్ణ సహకారం అవసరమని ఆమె విజ్ఞప్తి చేశారు.


శ్రీ వి. వి. గిరికి మైకా కార్మికుల వినతి

గూడూరు, మార్చి 26: రైల్వే స్టేషనులో గూడూరు మైకా కార్మిక సంఘ కార్యకసంఘ కార్యకర్తలు శ్రీ వి. వి. గిరిని నిన్న కలిసికొని ఒక వినతిపత్రం సమర్పించారు. చిన్న చిన్న గనుల యజమానులకు ప్రభుత్వం అప్పులివ్వాలనీ, కార్మిక చట్టాలు ధిక్కరించే యజమానులపై చర్యతీసుకోవాలనీ, మైకా సంక్షేమ సంఘంలోని కార్మికసంఘ ప్రతినిధులిద్దరిని తీసుకోవాలనీ, కార్మికులకు యుక్తవసతులు కల్పించి ఆదివారాలకు కూడా జీతాలివ్వాలనీ, వారికి ప్రత్యేకం ఒక ఆస్పత్రి నిర్మించాలనీ వీరీవినతి పత్రములో కోరారు. మంత్రిగారు సమాధానమిస్తూ తాము శిక్షించనలేకుండా సహాయపడుతామని అన్నారు.

పిదప కాంటినెంటల్ మైకా ఎక్స్పోర్టు కంపెనీలో మైకాఅసోసియేషన్ వార్షికోత్సవంలో మంత్రిగారు ప్రసంగిస్తూ కార్మికులుకూడ పరిశ్రమల్లో భాగస్వాములని యజమానులు గుర్తించాలనీ, చట్టాలు పరిగ అమలు జరపాలనీ అన్నారు.

క్వారీ కార్మికుల వినతి

ఉయ్యూరు వెళ్ళేటప్పుడు ఇబ్రహీంపట్నంవద్ద క్వారీ కార్మికుల తరఫున ఒక వినతిపత్రం సమర్పించబడినది. కార్మిక చట్టాలు సరిగా అమలు జరపాలనీ, గనులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని రోజుకూలీ పద్ధతిని కార్మికులకు జీతమివ్వాలనీ యీవినతిపత్రంలో కోరారు.



కొత్తగూడెం ఆటల పోటీలలో ఛాంపియన్‌షిప్ బహుమతి పొందిన శ్రీ జి. జాన్ గారు.

క్రీడారంగం

మదనపల్లి ఫుట్‌బాల్

మదనపల్లి మార్చి 27 : ఆరోగ్యవరం అథ్లెటిక్ అసోసియేషన్ జరిపే సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టూర్నమెంటు నేడు ప్రారంభమైంది.

ప్రారంభంలో నే ఆరోగ్యవరం 'బి' టీముకు యంగ్ స్పోర్ట్సు మెన్ అసోసియేషన్ పై వాకోవర్ లభించింది. తర్వాత ఆరోగ్యవరం 'బి' చింతామణి జైహింద్ స్పోర్ట్సు క్లబ్బును 8-1 గోలులతో ఓడించింది. ఆరోగ్యవరం 'సి' చింతామణి యంగ్ మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్‌ను 2 గోలులతో ఓడించింది.

హిమాలయ శిఖరాల అధిరోహణ

న్యూజిలాండ్ జట్టు ప్రయాణం

బొంబాయి, మార్చి 27 : హిమాలయాలలో ఇదివరకు ఎవరూ ఎక్కని శిఖరాలు ఎక్కేందుకు వచ్చిన న్యూజిలాండు జట్టు నేడు ఇక్కడినుంచి లక్నో మీదుగా రాక్సాల్‌కు బయలుదేరింది. వీరు నలుగురున్నారు. నిన్న సిడ్నీనుంచి ఇక్కడికి వచ్చారు.

కేసరి హైస్కూలు వార్షిక క్రీడలు

మదరాసు, మార్చి 26: కేసరి హైస్కూలు వార్షిక వ్యాయామ క్రీడలలోను వక్తృత్వ పోటీలందును గెలిచినవారికి బహుమతులను మిసెస్ ఓ. సి. శ్రీనివాసన్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిప్యూటీ డైరెక్టరు స్కూలు భవనంలో యీ దినం జరిగిన సభయందు పంచిపెట్టారు. పిల్లల తలిదండ్రులు యితర పెద్దలు సభకు హాజరైనారు. శ్రీ కే. వెంకటరాజు గారు హెడ్‌మాస్టరు స్వాగతమొసగారు. మిసెస్ ఓ. సి. శ్రీనివాసన్ గారు యీ విద్యాసంస్థలో బాలబాలికలకు విద్యాబోధనావకాశం కలుగజేసిన ఏర్పాటు విజయవంతముగా సాగుచున్నందుకు మెచ్చుకొనిరి. మైలాపూరు పరిసర ప్రాంతాలలో తెలుగుపిల్లల విద్యావసరాల నిమిత్తం యీ హైస్కూలు డా॥ కే. యన్. కేసరిగారి దాతృత్వం వల్ల ఏర్పడినవారికి ఉపయోగపడుతున్నదని చెప్పి పోటీలలో విజయం గాంచిన బాలబాలికలను అభినందించారు. శ్రీ యస్. వెంకటాచలశాస్త్రి గారి ధన్యవాదాలతో సభ ముగిసింది.

రేడియో

సోమవారం, మార్చి 30వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసు వలె, 8 అంగ్లమున వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వార్తలు, 2 గానము (రి).

సా॥ 5-30 జగన్నాథ సింగ్ (గాత్రం), 5-50 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-15 సంగీతశిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, అన్నమాచార్య కీర్తనలు, గోష్ఠిగానం, 7-30 జగన్నాథసింగ్ (గాత్రం), 7-45 ఇంగ్లీషు ప్రసంగం, సాహిత్యద్వ్యాఖ్య (ప్రసంగం), ... 9 అంగ్లమున వార్తలు, 9-15 సంస్కృతి పరిణామం: నుతిం (అంగ్లప్రసంగం)

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం, 7-15 తమిళమున వార్తలు, 7-30 ..., 8 అంగ్లమున వార్తలు.

మ॥ 12-30 ... 1 ... 1-30 ... 1-40 హిందీలో వార్తలు, 1-50 ..., 2 తమిళమున వార్తలు, 2-10 మద్రాసు (ఎ) వలె, 4 మద్రాసు (బి) వలె, 4-30 సాహిత్య సంగీతం (రి),

సా॥ 5-30 ... (గాత్రం), 6 అంగ్లమున వా॥, 6-15 ... (గాత్రం), ... 7-15 తమిళమున వా॥, 7-30 మద్రాసు (ఎ) వలె, 7-45 ... 8 మద్రాసు (బి) వలె,

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥, 7-15 ఉదయగానము (రి), 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వలె, 1 గీతమాలిక (రి), 1-30 అంగ్లమున వా॥, 1-40 గానరంజని (రి), 1-50 తెలుగున వా. 2 కొరిరియు నిలయవిద్వాంసుడు 2-15 ఎస్. వి. కుప్పుస్వామి (గాత్రం), 4 వి. డి. ఇందిరం, 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె, 6-20 సుహోరాజపురం విశ్వనాథ అయ్యర్ (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, అన్నమాచార్యుల కీర్తనలు (గోష్ఠిగానం) 7-30 ... 7-45 ఇండియా ... 8 ..., జయలక్ష్మి (జంటగాత్రము) 8-30 మద్రాసు (ఎ) వలె 9-15 ... 9-30 ఎమ్. ఎ. కళ్యాణ కృష్ణభాగవతార్ వీణ :

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వీణ ..., 8 అంగ్లమున వా॥ 8.15 హిందీలో వా॥ 8-30 ... (రి) 8.40 వి. వి. సతెంకర్ ... 9 ...

మ॥ 12-30 ... (రి) 12-50 ... వా॥ 1 ... 1-30 ... (రి) 1-40 ... (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-50 కన్నడమున కార్యక్రమం, 6 ..., 6-10 స్థానిక ప్రకటనలు 6-15 ... 6-20 ఎస్. ... 6-45 గ్రామసీమ, ... 7 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ, 7-45 కన్నడమున వార్తలు, 8.15 ... 8 30 ... 8 40 ... 9 ... 9-15 ... 9-30 ... 9-45 ... ముగింపు;

గాంధీయ పద్ధతులలో స్వయం సంపూర్ణత సాధించండి

ఆంధ్రులకు శ్రీ కుమారప్ప ఉద్బోధ

శ్రీకాకుళం, మార్చి 25: "మన ప్రజలు ఆహారధాన్యాల కొరతవల్ల బాధపడుతూండగా మన రైతులు వర్జీనియా పొగాకువంటి వాణిజ్య పంటలు పండించి విదేశాలకు ఎగుమతి చెయ్యడం అన్యాయం" అని ఈవేళ పుదయం ఇచ్చాపురం పౌరులుజరిపిన పౌర సమ్మానానికి సమాధానంగా శ్రీ జె. సి. కుమారప్ప గారన్నారు.

ఆంధ్రరాష్ట్రం విషయం గురించి ప్రస్తావిస్తూ అడవులలో ఎవరో కొట్టి పడవేసిన మ్రానులను తెచ్చుకుని కొయ్యపలకలు మొదలయినవి తయారు చేసుకునే వడ్రంగులలాగా ఆంధ్రయువకులు స్వామిసీతారామ్ ప్రభృతులు సముపార్జించిన ఆంధ్ర రాష్ట్రంవల్ల ప్రయోజనం పొందడం సమంజసం కాదన్నారు. గాంధీజీ ఆదేశాల ననుసరించి నవ్యాంధ్ర యువకులు కృషి చెయ్యాలని శ్రీ కుమారప్పగారు ఉద్బోధించారు.

స్వామిసీతారామ్ ఈవేళ నుంచి ప్రారంభించనున్న పర్వోదయయాత్ర సందర్భంలో శ్రీ కుమారప్ప గారిక్కడికి వచ్చారు. ఒరిస్సా, ఆంధ్ర సరిహద్దు గ్రామానుంచి స్వామిసీతారామ్ ఈయాత్ర ఈవేళ ప్రారంభించారు. ఈ సందర్భంలో స్వామిసీతారామ్ ప్రసంగిస్తూ శ్రీ కుమారప్ప ఆంధ్రులకు సన్నిహిత మిత్రులు ఉన్నారు.

రావులచెర్వు భూములు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు : మార్చి 25: నందికొట్కూరు తాలూకా పగడాల గ్రామంవద్ద ఉన్న రావుల చెర్వు లోతట్టుభూముల విషయంలో రెవిన్యూ బోర్డువారి సూచనలను ప్రభుత్వం ఆమోదించినట్లు, జిల్లా కలెక్టరు పి. వి. మాధవరావుగారు మా విలేఖరితో చెప్పారు.

ఈ చెరువు గర్భంలో 700 ఎకరాల భూమి ఉన్నది. ఇంతవరకు పాసు క్రిందను తేబడిన భూములను బహిరంగ వేలంలో అమ్మవద్దని, భూమి లేని నిరుపేదలు ఆక్రమించుకొని సాగుచేస్తుంటే, మార్కెట్ ధరకు అభూములను వారికివ్వాలని. డబ్బు ఒకసారే వసూలు చేయవచ్చు లేదా మార్కెట్ ధర ప్రకారం వచ్చే మొత్తంలో సగం ముందు తీసుకుని మిగతా సగం వాయిదాలమీద వసూలు చేయవచ్చునని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ షరతులతో పుగా నే, భూములనువారికి యిచ్చివేయడం పూర్తి అయితే, జూలైనుంచి వ్యవసాయం చేసుకొనే వీలువుంటుందని ప్రభుత్వఉత్తర్వులు ఉన్నదట.

కమ్యూనిస్టేతర పక్షాలు ఏకంకావాలి

ప్రధాని ప్రకటనకు హర్షం

వెలుబుతూ కళావెంకట్రావుగారి ఉద్బోధ

అమలాపురం, మార్చి 27: అక్టోబరు ఒకటవ తేదీనుంచి ఆంధ్రరాష్ట్రం ఏర్పడగలదంటూ ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు హర్షం వెలిబుచ్చుతూ శ్రీ కళావెంకట్రావుగారు ఈ వేళ ఆంధ్రపత్రిక విలేఖరితో ఇలా అన్నారు :

"ఆంధ్రలోని ప్రజాస్వామిక పక్షాలన్నీ ఏకకంఠంతో తెలిపిన కొన్ని కోరికలను భారత ప్రభుత్వం త్రోసి రాజనడం కొంచెంబాధగా నేవున్నది. అయినా అక్టోబరు ఒకటవ తేదీనుంచి ఆంధ్రరాష్ట్రం అమలులోకి రాగలదని ప్రధాని నెహ్రూ ప్రకటించడం ముదావహం. ఏమైనా ఇక ఆంధ్రరాష్ట్రం ఏర్పడనున్నది. కనుక ఆంధ్రులందరు సమైక్యమై వివాదాలన్నిటిని కూలంకషంగా పరిశీలించి సుస్థిరాంధ్ర ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పడానికి కృషి చెయ్యాలి. మద్రాసుశాసన సభలోనికమ్యూనిస్టేతర పక్షాలన్నీ ఏకమైతేనే ఈఆశయం నెరవేరుతుంది. ఈ ఆశయసిద్ధికి కృషి చేయవలసినబాధ్యత శ్రీయుతులు రంగా, సంజీవరెడ్డి, ప్రకాశంగారల మీద నున్నది. ఏమైనా అద్యతనభావిలో అన్నివిధాల మనకు మేలేకలుగుతుందని ఆశింతుదాము" (స్వ. వి.)

ఆంధ్ర సిమెంటు కంపెనీ

రెసిడెంట్ డైరెక్టరుకు విందు

విజయవాడ, మార్చి 25: ఆంధ్ర సిమెంటు కంపెనీ రెసిడెంటు డైరెక్టరుగ నియమించబడిన శ్రీ దాసరి శ్రీమన్నారాయణ చౌదరిగారి గౌరవార్థం నిన్న సాయంకాలం ఆఫీసర్సు క్లబ్బులో విందు జరిగింది. పట్టణంలోని ప్రముఖులు కొందరు చేసిన ఈవిందుకు స్థానిక పురప్రముఖులు, ఉద్యోగులు చాలమంది హాజరయినారు. పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టరు తెన్నేటి చలపతిరావుగారు శ్రీమన్నారాయణ గారిని సభలకు పరిచయం చేశారు.

శ్రీ శ్రీమన్నారాయణచౌదరిగారు మాట్లాడుతూ కార్మికుల శ్రేయోభివృద్ధికి తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తాననీ, కార్మికులు కోరుతున్న 'కాంట్రాక్టు పద్ధతి మాన్పించుట'కు తాను నిశ్చయించుకున్నాననీ కార్మికులు తను సహకారమును వాగ్దానం చేశారనీ, యిందుకు కావలసిన విషయాలన్నీ తాను పరిశీలిస్తున్నాననీ, చెప్పారు. ఈ కంట్రాక్టరులు సాలుసరి రు 30,000 లు పొందుతున్నారని, ఈ మొత్తమును కార్మికుల శ్రేయస్సుకే వినియోగిస్తే బాగుంటుందని తన అభిమతమని యిందుకు తాను కృషి చేస్తున్నానని చెప్పారు.

కార్మికులు పరిశ్రమలలో భాగస్వాములనే మాటను మర్చిపోకుండా హృదయపూర్వకంగా కృషి చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. జి. సుబ్బరాజు గారు కృతజ్ఞతాభి వందనములు సమర్పించారు. (స్వ. వి.)

ఆంధ్రకవియిత్రికి సన్మానం

తెనాలి, మార్చి 25: నిన్న తెనాలి ఆర్య వైశ్య యువజన బృందమువారు శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారికి మాజేటి అన్నపూర్ణమ్మగారి గర్ల్సు నిలయము ముందు వేయబడిన సీతారామ కళ్యాణ మండపమందు గొప్ప సన్మానము చేసిరి. సన్మానసభకు నోరి నరసింహశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు లక్ష్మీకాంతమ్మగారి భాషాసేవను కొనియాడి ఆమెను ఆశీర్వదించిరి. తరువాత లక్ష్మీకాంతమ్మగారు శ్రీరామ జీవితములోని ఆదర్శములగూర్చి ప్రసంగించిరి. ... వందనములతో సభ ముగిసెను. సభకు ముందు నరసింహశాస్త్రిగారు తమ ఇంటిలో లక్ష్మీకాంతమ్మగారికి విందు చేశారు. (స. వి.)

ద్వారం వెంకటస్వామినాయుడు గారికి సమ్మానంచేసే ఏర్పాట్లు

గుంటూరు, మార్చి 25: కేంద్ర ప్రభుత్వ సంగీత బహుమతినందుకున్న సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు ద్వారం వెంకటస్వామినాయుడుగారు ఏప్రియలు నెల 2వ తారీఖున ఈ పట్టణమునకు విచ్చేయు సందర్భమున వారికి త్యాగబ్రహ్మగానసభవారును, గుంటూరు సాహిత్యగోష్ఠివారును ఘనముగ స్వాగత మిచ్చుటకు నిశ్చయించుకున్నారు. ఆరోజు సాయంకాలం వారి ఫిడేలు కచ్చేరి ఏర్పాటు చేయుటకు కూడ త్యాగబ్రహ్మగానసభవారు నిశ్చయించారు. (స్వ. వి.)

శ్రీ హెచ్చైమిసిడీమండలి వార్షికోత్సవం

... మార్చి 25: స్థానిక శ్రీ హెచ్చైమిసిడీమండలి వార్షికోత్సవము ఈ నెల 23వ తేదీన జరిగినది. మండలి సభ్యులు ... జరిపారు. ఆ సాయంకాలం ... శ్రీ ... శాస్త్రిగారు రామాయణ కాలక్షేపము జరిపారు. ఆరోజునుంచి ప్రతి సాయంకాలం 5 గంటలనుంచి 6-30 గంటలవరకు శ్రీ ... శాస్త్రిగారు రామాయణ కాలక్షేపము జరుపుతున్నారు. (స్వ. వి.)

ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాలకు విరాళాలు

దాతల పేర్లు

విజయవాడ, మార్చి 26: యావజ్జీవ సభ్యులు పునాదిపాడు గ్రామస్థులు శ్రీయుతులు మద్దాలి పుల్లయ్య చౌదరి, పోలవరపు మనుసూదనరావు చౌదరి గార్లు తలొక రు 500/-లు విరాళంగా యిచ్చినారు.

ప్రత్యేక సభ్యులు పునాదిపాడు గ్రామస్థులు శ్రీయుతులు మద్దాలి రామచంద్రయ్య, హనుమోలు కోటయ్య చౌదరి, పై. బసవపూర్ణ చంద్రరావు చౌదరి, అర్. వెంకటేశ్వరరావుచౌదరి గార్లు తలా ఒక వందరూపాయలు, మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీయుతులు జల్లు రామారావు, పిల్లారిశెట్టి లక్ష్మీనారాయణ పార్థసారథినాయుడు, కె. వి. శ్రీనివాసన్, దాసా కృష్ణరావు, కె. వి. రాఘవయ్యనాయుడు, పిన్నమనేని లింగయ్యచౌదరి, సి. నాగేశ్వరరావు, వి. కె. బాపయ్యచౌదరి, వేమూరి నరసింహారావు, సి. యస్. చలపతిరావు, కె. ఎ. అర్. హెబ్బార్ గార్లు తలా వక రు 100/-లు యిచ్చినారు.

సాధారణ సభ్యులు, పునాదిపాడు గ్రామస్థులు శ్రీయుతులు పిడికిటి వెంకట్రామయ్యచౌదరి, మద్దాలి బసవరావు కంకిపాడు గ్రామస్థులు శ్రీ తిక్కిరెడ్డి లక్ష్మయ్య నాయుడు, మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీయుతులు కె. వి. రమణయ్యనాయుడు, జె. వి. అర్. శర్మ, జి. బ్రహ్మయ్య నాయుడు, యస్. ప్రకాశరావు, కొకర్లమూడి సుబ్బారావునాయుడు, కె. సత్యనారాయణరావు, కొల్లి కోటేశ్వరరావు, యం. శేషాచలం, కె. నరసింహమూర్తి తోట సుబ్బారావునాయుడు తోట వెంకటసుబ్బయ్యనాయుడు, అర్. అచ్యుతరామయ్య, బి. హెచ్. నరసింహారావు, తాడేపల్లి శ్రీరాములు, వడ్డి రంగారావ్, ఎమ్. నాగేశ్వరరావు, మాజేటి వెంకటనాగభూషణం, కొత్త రంగారావు, టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొమ్మన రామయ్యనాయుడు, ఎ. ఎన్. రావు, పి. గజపతిరావు, శీలంశెట్టి శ్రీధరం, జి. వి. ఆర్. నారాయణ, అడపా శ్రీరాములునాయుడు, పెదసింగు లక్ష్మణరావు, చిన్నకోట శర్మారావు, కుప్పుస్వామి, టి. హయగ్రీవరావు, చిన్నకోట రామలింగం, బల్లారి సుబ్బారావుగార్లు తలా వక రు 50/-లు విరాళంగా యిచ్చినారు.

కృష్ణాజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ

విజయవాడ, మార్చి 23: కృష్ణాజిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి సామూరు వెంకటేశ్వరరావు ఈదిగువప్రకటన చేస్తున్నారు:-

"ఏప్రియల్ 11, 12 తేదీలలో విజయవాడలో జరుగవలసిన ఆంధ్రరాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ కన్వెన్షన్ వాయిదా వేయబడినది. తేదీలవివరం త్వరలో ప్రకటించబడును. "కృష్ణాజిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ కార్యాలయం గవర్నరుపేట రాను మందిరం వీధిలో (లోగడ రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యాలయం) లో స్థాపించబడినది. యికనుండి ఉత్తరములు వ్రాయువారు పై అడ్రసుకు వ్రాయ కోరెదను."

పురపాలకసంఘం స్వాగతం

కేంద్రమంత్రి శ్రీ వి. వి. గిరి గార్కి పట్టణ పురపాలకసంఘం వారొక సన్మానపత్రం సమర్పిస్తూ కార్మికుల అభివృద్ధికై కృషి చేయవలసినదిగా మంత్రి గారిని కోరారు. పురపాలక సంఘంవారు కార్మికుల గృహాలు నిర్మించేందుకు తయారు చేసి మంజూరు చేసిన ప్రణాళికలకు, ప్రభుత్వం అనుమతించలేదనీ 'గ్రూప్ అండ్ హెల్తు' యిన్సూరెన్సు స్కీములకు కూడ ప్రభుత్వం అనుమతించలేదనీ, కనుక యీ విషయమై శ్రద్ధ తీసుకోవాలనీ, భార్గవ కమిషన్ సిఫార్సుల దృష్ట్యా జె. వి. పి. రిపోర్టు పరిశీలించి మద్రాసులో విలీన ప్రాంతాలు మాకే చేర్చాలని ..., శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆశయములను సిద్ధింప జేయుటకు పండిట్ నెహ్రూకు నచ్చజెప్పాలనీ, ఆంధ్రుల న్యాయమైన హక్కులకు కృషి చేయాలనీకూడ యీ సన్మాన పత్రంలో కోరారు.

రాజమండ్రీలో రోటరీక్లబ్బు

రాజమండ్రీ, మార్చి 25: రాజమండ్రీలో రోటరీక్లబ్బు స్థాపించు విషయములో కొందరు పురప్రముఖులు, వివిధవృత్తుల, వ్యాపారముల లో ఉన్నవారు, యిక్కడ మొన్న కలసి సంప్రదింపులు జరిపారు. కాకినాడ రోటరీ క్లబ్బు సభ్యులు ... కనకరాజుగారు సభ్యులకు విందిచ్చారు. అనేకరకముల వ్యాపారములు, వివిధ అభిరుచులు కలిగిన రాజమండ్రీలో రోటరీక్లబ్బు ఉండవలసిన అవసరం ఎంతేని వున్నదని డాక్టర్ కనకరాజు చెప్పారు. అనుభవజ్ఞులయిన రోటరీసభ్యులు శ్రీమాన్ యస్. రంగరాజన్ (జిల్లాజడ్జి)గారు సభికులకు రోటరీక్లబ్బు ఎట్లు నిర్వహించాలో, ఎట్లు నిర్వహించాలో వివరించారు. క్లబ్బు సభ్యులుగావుండి, ప్రతి సమావేశమునకు హాజరవుటలో కలిగే అనుభవజ్ఞానమును వర్ణించారు.

... కాకినాడ ... రోటరీక్లబ్బు ... రోటరీక్లబ్బు నిర్వాహణ చేయుటకు నిశ్చయించారు. (స్వ. వి.)

విదేశాలకు నూలు ఎగుమతి

అక్కల కోటయ్యగారి ప్రకటన

చీరాల, మార్చి 23: నూలు ఎగుమతులను మార్చి రాష్ట్రచేనేత కాంగ్రెసు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారిలా తెలియజేస్తున్నారు.

"చేనేతవారిచే పనిచేయబడి మన దేశంలో అక్కరలేనటువంటి నూలే ఇతర దేశాలకు పంపబడుతున్నదని" మద్రాసు పరిశ్రమలమంత్రి గారు మార్చి 21వ తేదీన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ విషయంలో మంత్రి గారు యథార్థాన్ని గ్రహించలేదు. ప్రభుత్వము వారు నూలుఎగుమతులకు తిరిగి అవకాశం యిచ్చినతర్వాతనే చేనేతకు కావలసిన నూలు ధరలు విపరీతంగా పెరిగినవి.

"1952 నవంబరులో 25 రూపాయిలున్న 40వ నంబరు నూలు ఈనాడు 32 రూపాయిలకు పెరిగింది 38 రూపాయిలున్న 60వ నం॥ నూలు 10 పౌనులకట్టరు. 48లకు పెరిగింది. 60 రూపాయిలువున్న నెం 80 నూలు కట్ట 72 రూపాయిలకు పెరిగింది.

"అసలే చౌక మిల్లుబట్టల పోటీతో చేనేత వస్త్రాలధరలు తగ్గి బజారులు పడిపోయిన చేనేతవారికి నూలుధరలు పెరగడం గొడ్డలి పెట్టయినది. చేనేతకు అవసరములేని నూళ్ళను మిపతో ఎగుమతికి ప్రభుత్వమునుంచి అనుమతి పొందిన మిల్లులవారు చేనేతకు అవసరమైన నూళ్ళనే ఎగుమతి చేస్తున్నారని చెప్పడానికి పైనవివరించినట్లుగా నూలుధరలు పెరగడమే తార్కాణము.

భీమవరం నియోజక వర్గం ఉపఎన్నిక

పోటీచేయాలని ప్రజా సోషలిస్టుపార్టీ నిర్ణయం

భీమవరం, మార్చి 26: ప. గో. జిల్లా ప్రజా సోషలిస్టుపార్టీవారు మొన్న ఇక్కడ సమావేశమై మద్రాసుశాసనసభకు భీమవరం నియోజకవర్గంనుండి జరుగు బై-ఎలెక్షన్‌లో పోటీచేయ్యాలని నిర్ణయించారు. ఈ సందర్భంలో 29వ తేదీన శ్రీ ప్రకాశం, విజయనగరం మహారాజాగార్లు వస్తారు. అప్పుడు తిరిగి సమావేశమై అభ్యర్థిని నిర్ణయిస్తారు.

శెట్టిబలిజలను వెనుకబడిన జాతుల పట్టీలో చేర్చాలి

ఉరవకొండ, మార్చి 26: శాసన సభ్యులు శ్రీ సంజీవనారాయణప్ప, శాంతప్ప గార్లు విద్యామంత్రిని 20వ తేదీన కలుసుకొని రాయలసీమ శెట్టి బలిజ సంఘీయులను వెనుకబడినజాతుల పట్టీలో చేర్చి, ఎక్కువ విద్యా సౌకర్యాలు కలుగజేయాలనీ కోరారు. మంత్రిగారు తగుశ్రద్ధ తీసుకొంటామని సమాధానమిచ్చారు.

మత్స్య పారిశ్రామికులు: శ్రీ కోటేశ్వరరావుగారి విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 27: కేంద్ర ప్రభుత్వంవారు వెనుకబడినజాతుల అభివృద్ధికితగు సూచనలు చేసేందుకుగాను శ్రీ కాకా కలేల్కరు అధ్యక్షతన ఒక కమిటీని నియమించినందుకు తమ హర్షం ప్రకటిస్తూ, ఆంధ్రదేశంలో వెనుకబడియున్న జెస్తసంఘీయులందరు సమావేశమై తాలూకా కమిటీల నేర్పరచుకుని విచారణ సంఘంవారికి ఒకనివేదికను సమర్పించాలని శ్రీ ఎం. కోటేశ్వరరావు గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కృష్ణాజిల్లా భారతీయ జనసంఘం

విజయవాడ, మార్చి 26: భారతీయ జనసంఘము కృష్ణాజిల్లాశాఖ నిన్న సాయంకాలం ఏర్పాటు చేయబడింది. అధ్యక్షుడు: శ్రీ యం. యల్. నరసింహారెడ్డి, కార్యదర్శి: శ్రీ జి. యం. ఠాకూర్, కోశాధికారి శ్రీ యం. శ్రీరామమూర్తి, మరి 16 మంది సభ్యులు గల కార్యవర్గం ఏర్పాటు చేయబడింది.

శ్రీ కాకుళంలో హరిజన హాస్టళ్లు

విద్యామంత్రికి శాసనసభ్యుల విజ్ఞప్తి

మదరాసు, మార్చి 28: శ్రీ కాకుళం జిల్లా శాసనసభ్యులు శ్రీయుతులు టుకలాపు లక్ష్మణదాస్, పి. గున్నయ్య, వి. చంద్రచూడామణిదేవు విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుకు ఒకవిజ్ఞప్తిని సమర్పిస్తూ ఈ మూడు తాలూకాలలోని హరిజనులు వెనుకబడివున్నందునను విద్యాసౌకర్యములు లేనందునను శ్రీ కాకుళముజిల్లా పార్వతీపురం, సీపురపల్లి, పాతపట్నం తాలూకాలలో కనీసం మరో మూడు హరిజన్ హాస్టళ్ళను ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ యం, వి. కృష్ణారావు

మదరాసు, మార్చి 27: విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణారావు గారు 29 తేదీన వేటపాలెం శ్రీ కవి శంకరశాస్త్రి వర్ధంతి ... మంత్రిగారు 28 ... వేటపాలెంనుండి 30 తేదీన ... వస్తారు.

2-వ ఎలిజబెత్‌కు సింహళరాణీ హోదా

కొలంబో, మార్చి 27: సిలోన్ ప్రతినిధులసభ నేడొక బిల్లు ఆమోదించటంతో క్వీన్ ఎలిజబెత్ 2-వ ఎలిజబెత్ అధికారికంగా సిలోన్ రాణిఅయింది. ఈబిల్లుకు అనుకూలంగా 48, ప్రతికూలంగా 18 ఓట్లు వచ్చాయి. ప్రధాని సేనానాయక 'సిలోన్ రాణి' అనే పదం సిలోనుకూ, రాణికీగల నిజసంబంధానికి నిదర్శనమనీ, ఆమె సిలోన్ రాణి కావడం బ్రిటిష్‌రాణి అయినందువల్ల కాక సిలోన్ రాజ్యాంగం సమ్మతించినందువల్లనేననీ అన్నారు.

ప్రకటన

మద్రాసు కార్పొరేషన్

బండ్లు - పశువులవున్ను - 1/1953-54 సం॥ నకు లైసెన్సు జారీ చేయు విషయమై-మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు సెక్షను 122 మరియు 124 (3) ప్రకారము నోటీసు

1953-54 సంవత్సరము మొదటి సగభాగమునకు బండ్లకు, పశువులకు-సైకిల్సుకు, సవారి బండ్లకు వగైరాలకు యివ్వవలసిన లైసెన్సులు 1-4-1953 తేదినుండి మద్రాసు రిప్పన్ బిల్డింగ్సువద్ద ఉదయము 11 గంటలనుండి మధ్యాహ్నము 3 గంటలవరకు ఆఫీసు పనిచేయు అన్ని దినములలోనున్నూ దిగువ ప్రదేశములలో ఉదయం 8 నుండి 11 గంటలవరకు 30-4-1953 తేదివరకున్నూ పన్ను మొత్తము, డిపుకు (లైసెన్సు బిళ్ల) ఖరీదు చెల్లించిన వారికి జారీ చేయబడు నని యిందుమూలముగా ప్రజలకు తెలియపర్చనైనది.

1. డివిజన్ 16 - త్రిప్లికేన్ బీచ్ ...కార్పొరేషన్ డిస్పెన్సరీ యింటి యార్డు.
2. ,, 20 - సెంబియం ...కార్పొరేషన్ ఎలక్ట్రిక్ సబ్-స్టేషన్ ఆఫీసు, పేపరు మిల్సు రోడ్డు.
3. ,, 35 - కోడంబాకం ...కార్పొరేషన్ స్కూలు, ఆర్కాటు రోడ్డు
4. ,, 47 - సైదాపేట ...సైదాపేట మునిసిపల్ ఆఫీసు, పాత భవనములు.
5. ,, 50 - అడయారు ...ఒల్ కాట్ మెమోరియల్ స్కూల్.


మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు 1919 లోని సెక్షన్సు 122(1), 124 (3)ల ప్రకారము నాకు యివ్వబడిన అధికారమును పురస్కరించుకొని యిందుమూలమున ప్రకటించునది యేమనగా 1-6-1953 తేదీన గాని ఆ తేదీ లగాయితు-

(1) ఈ సిటీలో వుంటూ, మునిసిపల్ ఆఫీసులో రిజస్టరైన ప్రతి సైకిలుకు, లేక ట్రైసికిలుకు ఇవ్వబడిన మునిసిపల్ నెంబరు పదరు సైకిలు, లేక ట్రైసికిలుయొక్క ముందు చక్రమునకు యెడమవైపు యిరుసు - వట్టుకు బిగింపవలెను.

(2) మునిసిపల్ ఆఫీసులో రిజస్టరైన ప్రతి బండి స్వంతదారుకు యివ్వబడిన మునిసిపల్ నెంబరు బండి చట్రమునుయొక్క కుడివైపు బిగింపవలెను

(3) సిటీలో కిరాయి తోలుటకు ఉంచబడిన రిక్షాలు, జటకాలకు యితర సవారి బండ్లకు యివ్వబడిన మునిసిపల్ నెంబరు పదరు బండికి కుడివైపున స్పష్టముగా కనబడునట్లు బిగింపవలెను.

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు, } వి. యన్. సుబ్బరాయన్, కమీషనరు, 25-3-1953




నిడదవోలు(?)లో యువకుల పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు మహాసభ జరిగింది. ఆ సభలో పాల్గొన వేదిక గీతి పరివారలు ప్రముఖ నాయకులు శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, పుచ్చలపల్లి(?) సుందరరాజు, వేముల కూర్మయ్య, అల్లూరి సత్యనారాయణరాజు, మాట్లూరి రంగయ్య, గంగరాజు, బ్రహ్మయ్య గారలు ఆహ్వాన సంఘ సభ్యులు కమ్ముల మాణిక్యాలరావు ప్రభృతులీ చిత్రంలో వున్నారు.



గవర్నరు శ్రీ ప్రకాశ కోరింగ ప్రాజెక్టువద్ద నున్న నీటి పంపు యంత్రానికి ప్రారంభోత్సవం చేయగా ఆ పంపువల్ల సప్లయి అవుతున్న నీటి ప్రవాహం ఈ చిత్రంలో కనిపిస్తున్నది.



కోరింగ ప్రాజెక్టు వద్దనున్న నీటి పంపు యంత్రాన్ని గురించి గవర్నరు శ్రీ ప్రకాశ అక్కడ చీఫ్ ఇంజనీరు, సూపరింటెండింగు ఇంజనీరులతో మాట్లాడుతున్న దృశ్యం.



... ఇడీ ప్రపంచం అనే నాటకం ప్రదర్శించి ప్రశంస బహుమతి నందిన తిరుపతి లలితకళా సమితి ఫోటో. ఈ చిత్రంలో శ్రీయుతులు, సి. రాజగోపాలాచార్యులు, ఎస్. శ్రీరాములు, సి. కె. ఆర్. జయరామకృష్ణన్, ఎస్. సచ్చిదానందం, టి. పతిరాజులు, కె. రామచంద్రారెడ్డి, కె. ఎస్. కృష్ణమూర్తి ప్రభృతులున్నారు.

వెంకటరామన్‌పై 'లంచగొండి' ఆరోపణ

డిప్యూటీ కార్యదర్శి సాక్ష్యం

న్యూఢిల్లీ, మార్చి 27: పూర్వం భారత ప్రభుత్వం వాణిజ్య పరిశ్రమల శాఖయందు, పరిశ్రమలు సరఫరా శాఖయందు కార్యదర్శిగా పనిచేసిన ఎస్. వి. వెంకటరామన్ లంచాలు పుచ్చుకున్న నేరారోపణను గూర్చి జరుగుతున్న విచారణలో భారత కామర్సు పరిశ్రమలశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ బి. బి. సాక్సేనా నేడు సాక్ష్యం చెప్పారు.

సుకుమారన్, కన్నన్ అనే ఇద్దరు (తమిళులు) మేనేజరు, డిప్యూటీ మేనేజరులుగా పనిచేస్తున్న మిల్లర్స్ టింబరు అండ్ ట్రేడింగ్ కంపెనీకి ఈ ఎస్. వి. వెంకటరామన్ ప్రోద్బలాన్ని పురస్కరించుకొని తాను దిగుమతి లైసెన్సులు పంపాయించడానికి విపరీతంగా ప్రయత్నం చేయవలసి వచ్చిందని శ్రీ సాక్సేనా ఈ సందర్భంలో వివరించారు. ఈ ఎస్. వి. వెంకటరామన్ ద్వారా నేతనకు సదరు సుకుమారన్, కన్నన్‌లతో పరిచయం ఎట్లా ఏర్పడింది గూడా ఆయన వ్యక్తం చేసారు.

సదరు మిల్లర్స్ టింబరు అండ్ ట్రేడింగ్ కంపెనీకి దిగుమతి లైసెన్సులను జారీచేయడాన్ని గూర్చిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ 1950 సెప్టెంబరు 29 వ తేదీనాడు డిస్పోజల్ ఇంజన్లకుగాను 9 లక్షల 8 వేల రూపాయల విలువ మేరకు యీ కంపెనీకి లైసెన్సు గ్రాంటు చేయబడినట్లు శ్రీ సాక్సేనా వ్యక్తం చేశారు. ...

ఈ సందర్భంలో నాతో ఈ సదరు కంపెనీ డిప్యూటీ మేనేజరు కన్నన్ గూడా (సిసిఐ కంట్రోలరు) ఆఫీసుకు వచ్చారు. ఈ ఎస్. వి. వెంకటరామనే ఆయన్ని నాతో పంపించారు. ఈ కంపెనీ తరఫున కలప సామానుల దిగుమతి నిమిత్తం మరి రెండు అప్లికేషన్లు గూడా వున్నాయి.

ఈ కంపెనీ పెట్టుకున్న అప్లికేషన్లలో పేర్కొన్న సామానులు కొన్ని ఇండియాలో తయారవుతున్నవి వుండవచ్చు. ఆ విషయం తెలుసుకు రావలసిందని ఈ ఎస్. వి. వెంకటరామన్ నన్ను అభివృద్ధిశాఖవారివద్దకు పంపారు. నేను అచ్చట వాకబు చేసాను. ఈ కంపెనీకి కావలసిన సామానులో అరుదైయుటంలు దేశంలో నే దొరుకుతాయి తక్కిన వాటినిగూర్చి విచారించి చెబుతామని అభివృద్ధి శాఖవారు తెలియజేసారు. ఈ విషయాలను నేను వ్రాసుకొనివచ్చి, ఈ ఎస్. వి. వెంకటరామన్ ముందువుంచాను. ఈ వస్తువులను గూర్చి వివరాలతో ... తరగా లభించటం కష్టంగాబట్టి, వెంటనే అప్లికేషన్‌లో పేర్కొన్న అన్ని అయిటంలకు దిగుమతి లైసెన్సు గ్రాంటు చేయటం మంచిదని ఈ ఎస్. వి. వెంకటరామన్ అన్నారు. నేను అట్లాగే, ఆయన చెప్పినట్లు సిఫార్సు చేసాను.

ఇంతటితో యీ అప్లికేషన్‌లలో ...

కాశ్మీర్ చిన్న ఉద్యోగుల జీతభత్యాల సమస్య

కమిటీ పరిశీలన జరుగుతుందని అబ్దుల్లా: రాజ్యాధిపతి ప్రసంగానికి అసెంబ్లీ కృతజ్ఞత

జమ్మూ, మార్చి 27: కాశ్మీర్ శాసనసభ ఈ రోజు సదర్-ఇ-రియాసత్ ప్రసంగానికి కృతజ్ఞత తెల్పుతూ, తీర్మానం చేసింది. తీర్మానం మీద జరిగిన చర్చకు కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా సమాధానం యిస్తూ, క్రింది తరగతి ఉద్యోగుల జీతభత్యాలను పెంచడానికిగల అవకాశాలను పరిశీలించడానికి ఆర్థికశాఖా మంత్రి అధ్యక్షుడుగా ప్రభుత్వం ఒక కమిటీని నియమించదలచిందనీ, ఆయా శాఖలను పునర్వ్యవస్థీకరించడాన్ని గూర్చి కూడా ఈ కమిటీ దర్యాప్తు జరపగలదనీ, వెల్లడి చేశారు. ఈ కమిటీ 3 నెలల లోపల విచారణ పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది.

పరిపాలనా వ్యవస్థలో అవినీతి సర్వే సర్వత్ర వ్యాపించి పోయిందని ...

దొంగవ్యాపారం చేసిన లక్షాధికారి అరెస్టు

బొంబాయి, మార్చి 27: పాండ్స్ ... కటారియా అనే ఒక లక్షాధికారి అయిన బొంబాయి వ్యాపారస్థునికి ఐ. పి. సి. 420 క్రింద ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఈ రోజ 6 నెలల కఠినశిక్ష విధించారు.

1950 ఆగస్టు 16 వ తేదీన అవినీతి నివారణశాఖకు చెందిన ... పాండ్స్ సీసాలు దొరికాయి.

కటారియా సేవకులు కూడా కొందరు ముద్దాయిలుగా విచారణకు గురైనారు. కాని మేజిస్ట్రేటు వారిని వదిలివేశారు.

భీమవరం స్టేషన్లో చోరీ

1600 రూపాయలు అపహరించ బడినవట

భీమవరం, మార్చి 28: ...

ఆఫ్రికన్లపై మాప్ మాప్ దాడి

200 మంది చిత్రవధ

నైరోబీ, మార్చి 27: మాప్ మాప్ దౌర్జన్యవాదులు ఈ రాత్రి నైరోబీకి ఉత్తరంగా వున్న ఒక ఆఫ్రికన్ పేటపై దాడిచేసి స్త్రీలు శిశువులతో సహా 200 మంది కికుయూజాతి ప్రజలను చిత్రవధ చేశారు.

ఇది యిలా వుండగా మరో దౌర్జన్యవాదుల ముఠా సైవాషామీద దాడిచేసి 5 గురు ఆఫ్రికన్ పోలీసులను హత్య చేయడమే కాకుండా ఆ పట్టణంలోని పోలీసు ఠాణాను ముంచి ... తుపాకులను కొల్లగొట్టి, కొన్ని వేల పౌన్ల ఖరీదుగల సామానును అపహరించుకొనిపోయారు.

ఈ రెండు ప్రాంతాలకు ప్రభుత్వం తక్షణమే అదనపు సైనికులనూ పోలీసులనూ లారీలమీద తరలించింది. ...

ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు కూడా నిర్ధారణచేయాలి

ప్రత్యేక సంఘాన్ని వెంటనే నియమించాలని ప్రభుత్వానికి రాష్ట్ర శాసనసభ్యుని విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 27: ...

తెలంగాణా కవికథకుల సమ్మేళనం

సికిందరాబాదు, మార్చి 23: సికిందరాబాదు విజయకళా సమితివారి ఆధ్వర్యాన నేటి సాయంత్రం బజారు ... హాలులో తెలంగాణా కవికథకుల సమ్మేళనం జరిగింది. ...

నెల్లూరులో పాకీపనివాళ్ల సమ్మె

నెల్లూరు, మార్చి 28: ఇవ్వాళ మునిసిపలు పాకీవారు పనిలోకి రాలేదు. సమ్మెచేసిన జీతాలు పెరుగుతాయని కొందరు చేసిన దుష్ప్రచారంవల్ల మునిసిపలు పాకీవారు యీ పనికి పూనుకున్నట్లు తెలుస్తున్నది.

సైకిల్ రిక్షాల సమ్మె

సైకిల్ రిక్షావాళ్లు కూడ యజమానులతో అద్దె విషయంలో పేచీవచ్చి సమ్మె చేశారు. నెల్లూరులో మూడు వందల సైకిల్ రిక్షాలువున్నాయి. ఇందువలన నెల్లూరులో ప్రయాణీకులకు కొంచెం అసౌకర్యంగా వుంది.

... ఈ రోజ 1953-54 వ సంవత్సరపు బడ్జెటును ప్రతిపాదించారు. ఈ బడ్జెటులో 10½ లక్షల రూపాయల మిగులు చూపబడింది.

పంచవర్ష ప్రణాళిక క్రింద వచ్చే సంవత్సరం 269 లక్షలు ఖర్చుచేయబడుతుంది. అన్నిటికన్న ఈ బడ్జెటులో పంచవర్ష ప్రణాళికకు ప్రాముఖ్యం ఇవ్వబడిందనీ, ఆదాయపు పన్ను విధింపు పరిమితిని 3000 నుంచి 3600 రూ.కు పెంచటం అన్నది, ఈ బడ్జెటులో గమనించవలసిన మరొక ముఖ్యాంశమని, డోగ్రా గారు వివరించారు.

రాజరికాన్ని రద్దు చేయటంవల్ల సివిల్ పద్దులో ఏటా 4.1 లక్షల రూపాయల ఖర్చు తగ్గగలదని కూడా ఆయన తెలియజేశారు.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ చతుర్దశి 1953 సం॥ మార్చి 29 ఆదివారం

ఆ॥ చతుర్దశి ఘ 4-14 ఉత్తర ఫ 6-44 వర్జ్యం ప 10-59 ల 12-46 కు.

శు॥ పూర్ణిమ మార్చి 30 సోమవారం పూర్ణిమ ఘ 6-28 హస్త 24-0 వర్జ్యం ప 8-1 ల 4-47 కు.

ఆంధ్రపత్రిక

[illegible]

శ్రీ విజయ సం॥ చైత్ర శు॥ చతుర్దశి

ఆదివారం

వాంచూ నివేదిక-2

ఏ రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలు పరిశీలించడానికైనా, ముందు ఆ రాష్ట్ర విస్తీర్ణం, సరిహద్దులు నిర్ధారణ కావలసి వుంటుంది. న్యాయమూర్తి శ్రీ వాంచూ, ఆ కారణంచేతనే ముందుగా ఆంధ్ర రాష్ట్రం ప్రస్తుత మద్రాసు రాష్ట్రంలోని ఏయే జిల్లాలతో ఏర్పడవలసిందీ సూచించారు. బళ్లారి జిల్లా యావత్తూ ఆంధ్రరాష్ట్రంలో చేర్చినా తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం సుకరమౌతుందని వారు భావించి బళ్లారి జిల్లాను పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో చేర్చివేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఇందుకు భిన్నంగావుంది. రాయదుర్గం, ఆదోని, ఆలూరు తాలూకాలు మాత్రమే ఆంధ్రరాష్ట్రంలో చేరాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడంవల్ల ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలనుగురించి న్యాయమూర్తి శ్రీ వాంచూ సమర్పించిన నివేదికలో చాలా ప్రధానమైన మార్పులు జరగవలసిన అవసరం ఏర్పడింది.

తుంగభద్రా ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయడానికి ఇంకా మూడున్నర కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసివుంది. న్యాయమూర్తి వాంచూగారు ఈ ఖర్చును పూర్తిగా ఆంధ్రరాష్ట్రమే భరించాలన్నారు. ప్రాజెక్టు ఆంధ్రరాష్ట్రంలో వుంది గనుక, ఆ ప్రాజెక్టుపై ఖర్చును రాష్ట్రం ఏర్పడిననాటినుంచి ఆంధ్ర ప్రభుత్వమే భరించాలని వీరి వాదం. ఈ వాదం సబబుగానే వున్నట్లు కన్పించినా, శ్రీ వాంచూ 'తప్పు'వల్ల ఆంధ్రరాష్ట్రానికే ఎక్కువ నష్టం కలుగుతుంది. 1949-50 లో రాష్ట్ర విభజన సంఘం తుంగభద్రా ప్రాజెక్టును పూర్తిచేయడానికి అయ్యే ఖర్చును ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు చెరిసగం భరించాలనీ, ఆ పంచవర్షంలో అయ్యే అప్పును జనాభా నిష్పత్తి ప్రకారం రెండు రాష్ట్రాలు పంచుకోవాలనీ సూచించింది. మిగిలివున్న 355 లక్షల రూపాయల ఖర్చును, నాస్తవానికి మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాలు జనాభా నిష్పత్తి ప్రకారం భరించడమే న్యాయం. రాష్ట్రప్రభుత్వం కాలహరణం చేయక, త్వరంగా నిర్మాణ [illegible]

[illegible]

[illegible]

యీ వత్తు ఆంధ్రరాష్ట్రంలో చేరబోదుగనుక, బళ్లారి జిల్లాలోని ఆరు తాలూకాల మూ కేంద్ర ప్రభుత్వం మైసూరులో చేర్చింది గనుక లోగడ విభజన సంఘం సూచించిన విధంగా తుంగభద్రా ప్రాజెక్టు ఖర్చును ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలు రెండూ భరించవలసివుండును. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యవహారాన్నేగాక, అందుకు కావలసిన ధనసేకరణ విషయంలోనూ ఆంధ్ర రాష్ట్రానికి న్యాయంచేస్తారని ఆశిస్తున్నాం.

మచ్ ఖండ్ ప్రాజెక్టు విషయంలో వాంచూ సూచనలకు ఎక్కువ ఆక్షేపణవుండదు. ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి 1167 లక్షల రూపాయలు కావలసి వుండునని అంచనా వేయగా 1952 మార్చికి 725 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేయబడింది. 1952-53 లో మరొక ఇరవై లక్షలు మాత్రమే ఖర్చు చేయబడింది. ఇంకా 420 లక్షలు ఖర్చు చేస్తేగాని ఈ ప్రాజెక్టు పని పూర్తిగాదు. ఈ ప్రాజెక్టు ఇంతకాలం పూర్తిగాకపోవడానికి మద్రాసు ప్రభుత్వ 'పక్షపాత' వైఖరి కారణమని న్యాయమూర్తి శ్రీ వాంచూ గ్రహించియుండిన ఈ ప్రాజెక్టులన్నింటినీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమే, అవసరమైతే మద్యనిషేధాన్ని రద్దు చేసి అయినా, పూర్తిచేసుకోవాలని సలహా ఇచ్చివుండేవారు. ముఖ్యంగా మాచ్ ఖండ్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్రప్రభుత్వం కావాలని కాలహరణం చేసిందని దానికి ఏమాత్రం సందేహం లేదు. కనుకనే ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి అయ్యే యావత్తు ఖర్చును లక్షముం జనాభా నిష్పత్తిలోనే అయినా ఆంధ్ర రాష్ట్రంతోబాటు, మద్రాసు రాష్ట్రంకూడా భరించాలి ఈ ఆర్థిక వ్యవహారాలను పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ ఈ విషయాలన్నింటిని విచారించగలదని ఆశిస్తున్నాం.

న్యాయమూర్తి వాంచూగారు ఉన్నట్లు పరిశిష్ట మద్రాసు రాష్ట్రం, ఆంధ్రరాష్ట్రానికి ఏ మాత్రం నైతిక చెల్లించుకోలేకపోయిన సందర్భంలో అంత మొత్తాన్ని ఆంధ్రరాష్ట్రానికి పంచే అప్పునుంచి మినహాయించాలి.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, మోటారు రవాణా విషయంలో న్యాయమూర్తి వాంచూ అనుసరించిన పంపకవిధానం పూర్తిగా న్యాయంగా లేదనే చెప్పాలి. ఏ ప్రాంతంలోవున్న ప్రాజెక్టులకు ఎంత ఖర్చు అయింది, ఆ ఖర్చుకు ఆ ప్రాజెక్టునుంచి ఎంతి జమ అయింది తేల్చటం కష్టంగాదు. ఈ విధంగా లెక్కలువేస్తే ఆంధ్రప్రాంతంలోని ప్రాజెక్టులకైన ఖర్చు, ఆ ప్రాంతంనుంచే తిరిగి లభించిందనీ, మద్రాసులో ఆంధ్రేతర ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణానికికూడా ఆంధ్ర ప్రాంతం ఆర్థికంగా తోడ్పడిందనే స్పష్టమౌతుంది. ఈ లెక్కలన్నీ తయారుచేసి పంపకం చేయడం కష్టం కావచ్చు. అయితే ప్రస్తుతం నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తి అయ్యేవరకూ, వాటికి సంబంధించిన ఖర్చును ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు లభనం జనాభా నిష్పత్తిలో అయినా [illegible]

భయపడేవల్లు పరిశిష్ట మద్రాసు ఆంధ్రరాష్ట్రానికి తక్కువ వుండవలసిన అవసరంలేదు. ఆంధ్రప్రాంతానికి న్యాయం జరగాలని అనుకున్నప్పుడు, పరిశిష్ట మద్రాసు రాష్ట్ర ఆర్థికస్థితి అడ్డు రాకూడదు.

ఇక స్థిరాస్తి పంపకం విషయంలో, ముఖ్యంగా మద్రాసులోని భవనాల విషయంలో, న్యాయమూర్తి వాంచూ గారు అనుసరించిన పద్ధతి విభజన సంఘం వారు అనుసరించిన పద్ధతికంటే కొంత మెరుగ్గా వున్నా, అందువల్ల ఆంధ్రులకు పూర్తిగా న్యాయం జరిగించడానికి మాత్రం వీలు లేదు. కన్నెమెరా లైబ్రరీ, మ్యూజియం, పిరిజెన్సీ యారీ, జనరల్ ఆస్పత్రి, ఇతర ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ భవనాలు వీటన్నింటి నిర్మాణానికి ఇదివరకు అయిన ఖర్చును లెక్కించుచేసి అందులో ఆంధ్ర ప్రాంతానికి జనాభా నిష్పత్తి ప్రకారం 230 లక్షల రూపాయలు రావాలని వాంచూ అన్నారు. విభజన సంఘం నిర్ణయించిన మొత్తంకంటే ఇందువల్ల ఆంధ్రకు 130 లక్షల రూపాయలు అదనంగావచ్చినా అసలు విలువకట్టే పద్ధతి న్యాయంగా వున్నట్లు కన్పించదు. జనరల్ ఆస్పత్రి, కన్నెమెరా లైబ్రరీ, మొదలైన వాటి విలువను నిర్ణయించే సందర్భంలో కేవలం భవనాల కట్టుబడి ఖర్చునే కాక, ఆ భవనాల్లోవున్న చరాస్తి విలువను కూడా లెక్కలోకి తీసుకోవలసివుంటుంది. ఆంధ్ర హైకోర్టుకు ప్రత్యేక గ్రంథాలయం వుండదని శ్రీ వాంచూగారు తీర్పు ఇవ్వడంబట్టి కేవలం ప్రభుత్వ భవనాలకేగాని, ఆ భవనాల ఖరీదునుమించి భవనాల్లోవున్న చరాస్తికి విలువకట్టలేదని, పంపకంలో నాటి విషయమే ఆలోచించలేదని స్పష్టమౌతున్నది. ఈ విధానం ఏంత మాత్రం న్యాయంగా లేదు.

ఆంధ్ర అసెంబ్లీకిగాని, ఆంధ్రప్రభుత్వానికిగాని, ఆంధ్ర హైకోర్టుకుగాని భవనాలతోబాటు కావలసిన ఇతర పరికరాలు, ముఖ్యంగా గ్రంథాలయాలు, ఎన్నోవున్నవి. అలాగే ఆస్పత్రుల విషయంలోనూ, వీటన్నింటిని ఆంధ్ర ప్రభుత్వం అమర్చుకోగలగడానికి న్యాయమూర్తి వాంచూగారు 'ప్రసాదించిన' 230 లక్షల రూపాయలు చాలవు. మద్రాసునగర అభివృద్ధికి ఇతరులతోబాటు ఆంధ్రులూ తోడ్పడినారని అంగీకరించిన శ్రీ వాంచూగారు ఆస్తిపాస్తుల పంపకం సందర్భంలో ఈ ప్రధానాంశాలను గమనించకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖవారు ఈ విషయంలో కూడా న్యాయం చేయవలసియున్నది.

ఇతర అప్పుల, ఆస్తుల పంపకంలోనూ, ప్రత్యేక నిధుల పంపకంలోనూ న్యాయమూర్తి వాంచూగారున్నా, విభజన సంఘం అనుసరించిన జనాభా నిష్పత్తి మాత్రాన్నే అనుసరించారు. ఈ లెక్కలు తేల్చడంలో కేవలం జనాభానే గాక వైశాల్యాన్నికూడా గమనించాలని లోగడ అనేక సందర్భాల్లో సూచించియుంటిమి. ఈ రెండు నిష్పత్తుల తీసుకొని లెక్కలు తయారుచేసిన ఆంధ్రప్రాంతానికి ఇంత అన్యాయం జరిగే అవకాశంలేదు.

ఇక మార్చి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్రీ వాంచూగారు వెల్లడించిన అభిప్రాయాలను ఆంధ్ర ప్రభుత్వం తగినంత శ్రద్ధగా పరిశీలించగలదు. ధార్ కమిటీవారు తయారుచేసిన అంచనాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రానికి సాలా ఆరున్నర కోట్ల రూపాయల లోటు వుంటుంది. వాంచూగారి అంచనాల ప్రకారం రెండున్నర కోట్ల రూపాయల లోటు తేలింది. విభజన సంఘంవారి అంచనాల ప్రకారం లోటు ఒకకోటి రూపాయల లోటు వుంటుందని తేలింది. అప్పటికీ ఇప్పటికీ ఆంధ్రప్రాంతానికి ఆదాయపు పన్ను, ఎక్సయిజు పన్నులనుంచి వచ్చేభాగం కోటి రూపాయలు పెరిగింది కనుక నూతన రాష్ట్రానికి భయపడవలసినంత లోటు వుండదు. వాంచూగారు 1952-53 అంచనాల ప్రకారం సూచించినట్లు రెండున్నర కోట్ల రూపాయల లోటు తేలినా ఆ లోటును ఆంధ్ర ప్రభుత్వం సులభంగానే భర్తీ చేసుకోగలదు.

మద్రాసు బి. ఏ. డిగ్రీకి తిరిగి తెలుగు పరీక్ష

వైస్‌ఛాన్సలర్ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రకటన

మద్రాసు, మార్చి 27 : డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియారు మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు యీలా ప్రాస్తున్నారు.

ఇప్పుడు జరుగుతున్న బి. ఏ. పరీక్షలలో తెలుగు అభిమానభాషగా తీసుకొనియున్న విద్యార్థులకు బి. ఏ. రెండవభాగం పరీక్షవాడు ఆ పరీక్షా ప్రశ్నలకు బదులు ఇంటర్మీడియటు పరీక్షాపత్రము పొరపాటున పంచబడింది. అందువల్ల ఆ పరీక్ష రద్దుచేయవలసవచ్చింది. తెలుగు ఆప్షనలుగల బి. ఏ. అభ్యర్థులకు తిరిగి వేరపరీక్షాపత్రము తయారుచేసి ఏప్రిల్ 7 వ తేదీని మధ్య 2 నుంచి 5 గం॥ మ॥ పరీక్ష జరుపబడగలదు. ఇంటర్మీడియటు 2 వ భాగం పరీక్షమాత్రం యిదివరకు ప్రకటించిన రోజుననే జరుగుతుంది.

మద్రాసు బార్ కౌన్సిల్

కార్యదర్శిగా కామరాజు కృష్ణమూర్తిగారి ఎన్నిక

మద్రాసు, మార్చి 27 : మద్రాసు అడ్వొకేట్లసంఘంవారు యీదినం సమావేశమై శ్రీ టి. ఎం. కృష్ణస్వామి అయ్యరు గారిని అధ్యక్షుడుగాను, శ్రీ ఎల. రంగనాథశాస్త్రి, శ్రీ కామరాజు కృష్ణమూర్తిగార్లు గౌరవ కార్యదర్శులుగాను, శ్రీ టి. పి. గోపాలకృష్ణన్ గారు ట్రెజరరుగా ఎన్నుకొన్నారు.

హరికథా కాలక్షేపం

మద్రాసు, మార్చి 28 : కొత్వాల్ చావడిలో కన్యకాపరమేశ్వరి దేవస్థానంవారు జరుపుతున్న శ్రీరామనవమి ఉత్సవాల సందర్భాన శ్రీ వై. వెంకట సుబ్బయ్యభాగవతులు మార్చి 30 వ తేదీ సాయంత్రం 5-7 గంటల మధ్య హనుమత్సందేశాన్ని గూర్చి హరికథ చెబుతారు. 29 సాయంత్రం 5-7మధ్య సీతాపహరణాన్ని చెబుతారు.

తేనీటి విందు

మద్రాసు, మార్చి 28. శ్రీమతి కోసగం అమ్మన్నరాజా గారిగౌరవార్థం రాయపేట ఆంధ్ర విజ్ఞాన సమితి సభ్యులు 29 ఆదివారం సాయంత్రం 5½ గం. లకు తేనీటివిందు చేస్తారు. తర్వాత వినోదప్రదర్శనంజరుగుతుంది.

రాష్ట్ర ఆర్థికమంత్రి

మద్రాసు, మార్చి 28 : మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు 30 వ తేదీ మార్చి సోమవారం 5-30 గంటలకు పెరంబూరు బారక్సుగ్రౌండ్సులో కార్మికుల అదనపు భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

నగరంలో ఉష్ణోగ్రత

మద్రాసు, మార్చి 28 : మద్రాసులో నిన్న టెమ్పరేచర్ ఎండ కాక తీవ్రంగా ఉంటోంది. నిన్న ఉష్ణోగ్రత 103.6 డిగ్రీలు ఉండినది. ఈ దినం ఉష్ణోగ్రత 103.8 డిగ్రీలు. అల్పోష్ణం 81.8 డిగ్రీలు.

సినిమా ఆర్టిస్టుల సంఘ కార్యవర్గం

మద్రాసు, మార్చి 27 : సినీ ఆర్టిస్టుల సంఘం (తేనాంపేట) శ్రీ. రాఘవ గారి అధ్యక్షతను 24 సాయంత్రం తేనాంపేటలో సమావేశమై ఆ సంస్థ కార్యనిర్వాహక [illegible] [illegible] ఎన్నుకొన్నారు. [illegible]

ఈ ఏడాది అంచనాల మించి జరిగిన ఖర్చులకు ధనం మంజూరు

అప్రాప్రియేషన్ బిల్లుపై అసెంబ్లీ చర్చ

మద్రాసు, మార్చి 27 : ప్రశ్నోత్తరములు ముగియగనే నేడు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం 1952-53 అదనపు ఖర్చులకు సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లు చర్చించవలెనని ప్రతిపాదించారు.

శ్రీ జి. సి. కొండయ్య (అత్యాశూరు స్వతంత్ర) చర్చను ప్రారంభిస్తూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతోందని చెప్పి పనులను నిలిపి వేయకుండా కొనసాగించాలని అన్నారు. బంజరు భూముల విషయమై ప్రభుత్వం ఇప్పుడు అనుసరిస్తున్న విధానమును మార్చుకోవాలి. లేని ఎనిల గ్రామాలలో ఆశాంతి ఎక్కువ కాగలదని హెచ్చరిస్తున్నాను. అడవులలో సాగుకు లాయకు అయిన భూమివుంది. దానిని భూమిలేని వారికి ఇచ్చే విషయం పరిశీలించాలి. ప్రాథమిక విషయములపై నిర్ణయంజరిగే వరకు కనీసం నిత్య కృత్య వ్యవహారములలో రైతులకు, ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూడాలని అన్నారు.

శ్రీ పప్పుల బాపునాయుడు (యలమంచిలి-కృషికార్) యలమంచిలి తాలూకాలో పంటలు నష్టమయినా శిస్తులు వసూలు చేయుచున్నందున రైతులకు కష్టము కలుగుతున్నవి. మద్య నిషేధాన్ని రద్దు చేయుట మంచిది. తాలూకాలో గీత వారికి నీరా గీతకు అనుమతి ఇప్పించాలి. వరహా, శారద నదులపై ఆనకట్టలు నిర్మించాలి. బర్మా కాందిశీకులకు సహాయం చేయాలి. చెరువులు కట్టు బావులను మరమ్మతు చేయాలి. రైతులకు అప్పులు ఇవ్వాలి. భూస్వాములు ఆక్రమించుకున్న బంజర్లను, ఇతర బంజర్లను పేద రైతులకు ఇచ్చి పట్టా ఇవ్వాలని కోరారు.

శ్రీ సోమయాజులు (తిరువెళ్ళూరు-కాంగ్రెసు), డా॥ సౌందరం రామచంద్రన్ (అత్తూరు-కాంగ్రెసు) బిల్లును బలపర్చారు.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ-కమ్యూనిస్టు) గడచిన సంవత్సరం ప్రజలకు ఏమీ న్యాయం జరుగలేదు. ప్రజల కోరికలను విన్నపములను ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. ఇక్కడ మాట్లాడిన వారంతా బిల్లును ప్రతిఘటించారు. విద్యుచ్ఛక్తి తగ్గింపువలన ఫాక్టరీలలో పనితగ్గి తత్ఫలితముగ ఉత్పత్తి తగ్గిపోతుంది. పోలీసులు ప్రభుత్వ పక్షమునకు చెందని రాజకీయ పార్టీల ఎడల కక్షతో వ్యవహరిస్తున్నారు. ఈ అదనపు ఖర్చును ఇక్కడ గాని బయట గాని ఇంగిత జ్ఞానముగల వారెవరూ ఆమోదించలేరని అన్నారు.

శ్రీ రత్నస్వామి పిళ్ళె బిల్లును ప్రతిఘటించారు.

శ్రీ సంజప్ప (కాంగ్రెసు) బిల్లును బలపరుస్తూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఆక్కడనుండి నీరుగాని, బియ్యంగాని రావనీ అందువలన తగు జాగ్రత్తలు ఇప్పటినుండి తీసుకొనుట అవసరం అని చెప్పారు.

శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి గారు (కావలి ప్రజా) కఱవుగురించి కేటాయించిన పిబ్బు కొద్దిగాకవలనుతోంది మాజిల్లాలో 10 ఏండ్లనుంచి కఱవుగా నుండి. కావలిలో మైనరు యీడేండ్లనుండి బోత్తిగాపోయింది. పిన్నమునుండి యిరిగేషన్ స్కీము 10 యేండ్లనుండి వేచియున్నా అనుమతి జరుగక లేదు. పెద్దస్కీములు అటుంచి తాత్కాలిక ప్రయోజనకరమైన చిన్న యిరిగేషన్ స్కీములు ప్రధానంగా తీసుకోవాలని కోరుచున్నాను.

ఆంధ్రులనబ్బు చాలావ్యయమయి జానితో వృద్ధిఅయిన మదరాసుపట్నం వదిలిపొమ్మని కోరడం చాలాఅన్యాయం. నిలుకడనిగాద కొంతకాలం తరువాత విడి వేరేస్థలాన్ని రాజధానిగా ఏర్పాటుచేసుకోవడానికి సమయం తగినసౌకర్యం లేనప్పుడు తీసుకొమ్మనడం ఏమిన్యాయం. మనంనిజమైన ప్రజాప్రతినిధులే అయితే మదరాసు సమస్యనుగూర్చి అభిప్రాయాన్ని అందరూ రాష్ట్రపతికి విన్నవించి సత్యాగ్రహం కూడా చేయడానికి సిద్ధపడాలి అన్నారు.

శ్రీ ప్రకాశ కోటయ్యగారు చేనేత వస్త్ర సమస్య గురించి మనమంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేస్తున్నారు. నేతపనివారు మార్గము నేతి వారికి [illegible] పనిచేయ యుద్దపరచుచున్నారు. [illegible]

శ్రీ పి. వెంకటస్వామి రెడ్డిగారు (వెంకటగిరి-కాంగ్రెసు) మా నియోజక వర్గము వెంకటగిరి సూళ్లూరుపేట తాలూకా [illegible] [illegible]

[illegible] నష్టమైనందున నష్టపరిహారం ఇవ్వవలసినదని [illegible] [illegible]

ఈ ఫసలీ ఆరంభములో గత నెలలో మంచివర్షములు కురిసినందువలన సూచనగా కనపడినది. గాని తర్వాత వర్షములు లేక కుడితి పంట మూటికి 80 వంతులు పోగా మిగిలిపోయినది. డిసెంబరు నెలలో కురిసిన వర్షములవల్ల రెండవ కారు పైర్లు వేసుకొనుటకు మాత్రం అవకాశం కల్గింది. ఈ పంట కూడా మూటికి 50 పైగా పండలేదు. కాని రైతులు 6 పంవత్సరాలుగా నేడు పీడితులై యున్నందున నాదారులై వ్యవసాయము కృషి జరుపుకోలేక యున్నారు. కాని కిరికి చిత్తూరు జిల్లాలోవలె రైతులకు రూ 50 వంతున వ్యవసాయ ఖర్చులకుగాను అప్పు యిప్పించవలసిందిగా ప్రార్థించుచున్నాను. ఈ సందర్భంలో ఒకోయి బాకీలు కిస్తుబంధిముగ వసూలు చేస్తూ వుంటే రిజల్టులు చేసిన విరాదల వలన మిల్లు సమీపాట పంటవరకు అపుడల చేసినారు. అందుచే ప్రభుత్వమునకు నా అభ్యర్థనములు కొని యందులో రివిన్యూమంత్రిగారు యీ బాకీలు విషయము ముఖ్యముగా గమనింప తగి యున్నది. జమీందారీ గ్రామములలో ఎస్టేట్లు భూముల చట్టం అమలులో నున్నపుడు పంటలు నష్టమైనపుడు రిమిషన్ యివ్వడం జమీందారు యిష్టముమీద ఆధారపడి యున్నది. రైతులకు హక్కు సాధించుటకు కోర్టు పోవటాని అవకాశం ఉండినది. ప్రభుత్వము జమీందారీలను స్వాధీనం చేసుకొనినందున రైతులకు ఆధార సిద్ధమైనహక్కులు పోయాయి. కాని యీ విషయం పునః పరిశీలించి రైతు రక్షణకు పూనుకోవలసిందిగా ప్రార్థించుచున్నాను.

తర్వాత క్షామనివారణ కార్యక్రమంలో ఆహారోత్పత్తి క్రింద జరుగుచున్న చెరువు మరమ్మత్తు పనులు పూర్తిగా నిలిపివేసినారు. మైనరు ఇరిగేషను క్రింద మాత్రము కొన్ని పనులు జరిగియు పనులు పూర్తి అయియుండియు గవర్నమెంటు శాంక్షను లేక బిల్లులు బట్వాడా లేక నిలిచియున్నవి. అందువల్ల తర్వాత కార్యక్రమములు అసలే జరుగుటంలేదు.

మంచినీటి బావులు గత సంవత్సరం క్షామనివారణ కార్యక్రమము క్రింద నా వెంకటగిరి తాలూకాలో 7 బావులు సాంక్షన్ చేయబడి పనులు దాదాపు పూర్తి అయియుండియు గవర్నమెంటు శాంక్షను లేక బిల్లులు చెల్లించక నిలిచిపోయాయి. ఇది చాలా విచారకరము. ప్రభుత్వం యీ పబ్బును వెంటనే చెల్లించుటకు ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

శాశ్వత క్షామనివారణజరగాలంటే నీటివసతులు కల్పించడము ద్వారానే అది వీలగును ఖోస్లా కమిటీవారు సిఫార్సు ప్రకారం కృష్ణా పెన్నారు పథకం ఆ సందర్భంలో సోమశిల, పులిచింతల ప్రాజెక్టులు ప్రభుత్వం పరిశీలన చేయుచున్నట్లు తెలియుచున్నది. ఈ సందర్భంలో ముఖ్యంగా రాయలసీమ చిత్తూరు నెల్లూరు జిల్లాలకు సంబంధించవల్ల ఉపయోగములేదు. ఇది మన రాష్ట్రములో ఆంధ్రదేశములో క్షామ నివాసమైన జిల్లాలు గావున వాటికి ముందు ప్రాధాన్య మివ్వడం కనీసధర్మము, సిద్ధేశ్వర ప్రాజెక్టువల్ల ఈ జిల్లాలు సుభిక్షము కాగలవు. కావున సిద్ధేశ్వర ప్రాజెక్టుకే ప్రథమస్థాన మివ్వవలసిందిగా మాకోరిక. ఈమధ్యన్ కాలములో స్థానికంగా ఉండే చిన్న చిన్న నీటివసతులు పరిచేయాలి.

గ్రామ ప్రాంతాలలో వైద్య అభివృద్ధి కార్యక్రమము నిర్వహించి ప్రజలకు వైద్య సౌకర్యాలు కలుగజేయాలి. వెంకటగిరి ఆసుపత్రి ప్రభుత్వంవారు తీసుకొని ప్రసూతి వైద్య సౌకర్యాలు కూడా చేయాలి.

శిస్తు తగ్గింపువిషయము జమీందారీల రద్దుబిల్లును ప్రొప్రయిటర్లకు అనుకున్నరీతిగా సవరించుటకు మాత్రమే ప్రభుత్వమువారు తలపెట్టియున్నారు. సర్వసామాన్యంగా భూమి శిస్తు విధానము మార్పు చేయవలసిన దిందైనా అవసరము. ముఖ్యమంత్రి గారుకూడా భూమి యొక్క [illegible] శిస్తు విధానము నిర్ణయించే [illegible] తీసుకొనుచున్నారు. శిస్తు [illegible] గా వసూలుచేయుచున్నారు. అయితే జిల్లాలో వుంటున్న మాగాణి భూములు అత్యధిక రేటు అన్ని తరగతుల భూములకు కూడా [illegible] పత్తు వున్నది. నా జిల్లాలో నెల్లూరులో అత్యధిక శిస్తురేటు రూ. 9-8-0 వున్నది. కనిష్టమైన భూమి శిస్తు కూడా 9-8-0 [illegible] ఇది అన్యాయం కాదా? [illegible]

[illegible]

నిరసనలు : ప్రభుత్వ - ఆర్థిక [illegible]

[illegible]

పెద్ద ప్రాజెక్టుల విషయమై అశ్రద్ధ జరగడం లేదు

ప్రజాసభలో నందా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27 : మేజరు ప్రాజెక్టులనిర్మాణం పట్ల అభిశ్రద్ధ, మైనరుప్రాజెక్టుల పట్ల ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నదని నేడు ఇరిగేషన్ డిమాండ్లను గూర్చి జరిగిన చర్చ సందర్భంలో పార్లమెంటు సభ్యులు చేసిన విమర్శను ప్లానింగు మంత్రి గుల్జారీలాల్ నందా ఖండించారు.

జలాభివృద్ధికి మైనరు ఇరిగేషన్ స్కీములుగూడా అవసరమని ప్రభుత్వం భావించిందని ఆయన అన్నారు.

నేను ప్లానింగు, ఇరిగేషన్, విద్యుత్తు ఈ పద్దులకు సంబంధించిన పబ్లిక్ అక్కౌంట్సు కమిటీని పెరిక వెల్లడించిన విషయాలు దృష్టిలోవుంచగా జరిగింది. ప్రభుత్వం ఈ కమిటీ వారి సిఫార్సులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులను కట్టడంలో ముఖ్యంగా హీరాకుడ్ విషయంలో డబ్బుపూరికే దుబారా అయిపోయిందన్న భావాన్ని సభ్యులు పెట్టుకోనక్కరలేదు. అట్లా దుబారా అయిన మొత్తం చాలా తక్కువ. అదీగాక యీ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులుఅంతా అవినీతిపరులనుకోవడంగూడా తప్పు. ఎందుచేతనంటే ఈ కమిటీవారి విచారణలో ఆట్టివారు 5 గురుకన్న ఎక్కువగాలేరని తేలింది అని శ్రీ నందా అన్నారు.

అదీగాక యీ లోపాలు 1951 లో జరిగాయి. ఇప్పుడువాటిని సర్దుబాటు చేసాను. ఇక ముందు పని అంతా షెడ్యూల్సు ప్రకారమే జరుగుతుంది అనిగూడా శ్రీ నందా చెప్పారు.

నేడు పార్లమెంటు ప్రజాసభలో జరిగిన ఈ చర్చలో శ్రీ యస్. వి. రామస్వామి, డా॥ మేఘనాథసాహా, శ్రీ సారంగధరదాస్, శ్రీ టి. యన్. సింగ్, ఎ. ఎం. థామస్, శ్రీ కృష్ణన్ నాయర్ ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ వి. ఆర్. చౌదరి నందికొండప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరారు.

నడిదారిలో మోటారు కారు బోల్తా

కష్టమ్సు అధికారికి బలమైన గాయాలు

కొత్తగూడెం,మార్చి 27 : వరంగల్లు కష్టమ్సుశాఖ సూపరింటెండెంటు జీవన ప్రసాదుగారు ఏకో ఆఫీసు పనిమీద నిన్నటిదినం సకుటుంబంగా ఇక్కడికి వస్తూవుండగా, నడిదారిలో ఇక్కడికి 10 మైళ్ల దూరాన ఆయన కారు ప్రమాదవశాత్తుగా బోల్తాకొట్టి, ఆయనకు ఆయన కుటుంబం వారికీ బలమైన గాయాలు తగిలినాయి. అందరినీ ఇక్కడి కొలరీ ఆసుపత్రిలో చేర్చారు. (స్వ. వి.

అనులు కాలేదు. భూస్వాముల ప్రయోజనములకే గాకుండా రైతాంగం ప్రయోజనములకు గాను ప్రభుత్వం శ్రద్ధతో ప్రజలకు అవసరమైన పనులు జరపాలి.

శ్రీ తిరుమల్ల నాగిరెడ్డి గారు : (కమ్యూ) పంచాయతీ ఎన్నికలలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. నెల్లూరులో ఒక పంచాయతీ ఆఫీసరు మొదట ఒక పార్టీ అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించి మళ్లీ ముఖ్యాహ్నం 2 గంటలకు వేరొకవ్యక్తి గెలిచినట్లు ప్రకటించడం జరిగింది. ఇట్టి అక్రమాల సమాచారం ప్రభుత్వ దృష్టికి తేబడినప్పటికైనా ప్రభుత్వం దానివిషయమై విచారణ చేయగల్గునని అభిప్రాయం.

మంత్రి సమాధానం

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు యిట్లా చెప్పారు. ఈఅప్రాప్రియేషను బిల్లు ఆమోదం అవసరంతో బడ్జెటు ఆమోదం పూర్తి అవుతుంది. లిరువాతి కొన్నిరోజులు చిల్లర పనులకు అసెంబ్లీ సమావేశం కావలసి ఉంటుంది. కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ సి. వి. కె. రావుగారు యీ బడ్జెటులో ప్రజల సొమ్మును దుబారా చేయబడుతున్నదని విమర్శించినారు. ప్రభుత్వం వ్యయం చేసే డబ్బు ప్రజలకే ఖర్చు చేయబడుతున్నది. గాని మంత్రులు దీనికి వాడుకోవడంలేదు, కమ్యూనిస్టు పార్టీ వారికి సిబ్బాయితే ఉన్నదని అనుకోరాదు. ఇతర పార్టీలు కూడా నిజాయితీతో వ్యవహరించగలవని వారు తెలుసుకోవాలి. రాష్ట్రమంతటా క్షామం ఉంది. ప్రస్తుత పరిస్థితిని బాగు పరుచుటకు ప్రభుత్వంవారు తమకు సాధ్యమైనంతవరకు కృషి చేస్తున్నారని నేను [illegible]

[illegible] అసెంబ్లీ [illegible] వాయిదా వేయబడింది. అంతటితో సభ మార్చి 30 వ తేదీ ఉదయం 8-30 గంటలవరకు వాయిదా వేయబడింది.

హైద్రాబాద్‌లో కార్మికుల ప్రదర్శనలు

(1-వ పేజీ తరువాయి)

అందజేయుటకుగాను వివిధ ట్రేడ్ యూనియనుల కార్మికులు (కమ్యూనిస్టు, సోషలిస్టు, పి. యుఫ్. టి. యూ. సి.) జిల్లా మేజస్ట్రేటు నిషేధాజ్ఞను కూడ సరకు చేయక ఊరేగింపుగా అసెంబ్లీ సమావేశం జరుగుతున్న శాసనసభా భవనంవైపు ఊరేగింపులు తీసుకొని వెళ్లారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల యూనియన్ ఆఫీసునుంచి వస్తున్న ఒక ఊరేగింపును శాసనసభా భవనానికి అరమైలు దూరంలో పోలీసులు అటకాయించి వారిని చెదరగొట్టడానికై మెల్లగా బెత్తం ప్రయోగం చేశారు. అయినా కొందరు కార్మికులు ఎలాగో సభాభవనం ఆవరణలోకి చేరారు. చేరి, కేకలు మొదలుపెట్టారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు సభలోనుంచి బయటకువచ్చి కార్మికులను శాంతపరచడానికి ఎంతెంతో ప్రయత్నించి చూచారు. అయినా, కార్మికులు కేకలు మానలేదు. అటు పిమ్మట ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన శ్రీ అంజయ్య, హింద్ మజ్దూర్ సంఘానికి చెందిన శ్రీ గిరి, శ్రీ సోమయాజులు అనే కార్మిక నాయకులుకూడ వచ్చి కార్మికులకు చెప్పి చూచారు. అయినా అందులో కొందరు కేకలు వేస్తూనే వచ్చారు.

ఊరేగింపులూ సమావేశాలపై నిషేధాజ్ఞను తక్షణం ఉపసంహరించుకోవాలనీ, ఇంతవరకూ అరెస్టయిన కార్మికులను వదిలిపెట్టాలనీ, లాఠీ ఛార్జిలో గాయపడిన వారికి పరిహారం ఇవ్వాలనీ కార్మిక నాయకులు కోరారు.

ఆర్థిక మంత్రి మెల్కోటే గారుకూడ బయటికివచ్చి కార్మికులను మంచిమాటలతో ఉద్బోధించారు.

రెండుగంటలపాటు కేకలు వేసి వేసి చివరకు శాసనసభ లేపటికి వాయిదా పడడంతో కార్మికులు ఎక్కడివారక్కడ వెళ్ళి పోయారు.

సభాభవనం ఆవరణలోకి వెళ్ళిన కార్మికులు ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికీ ఒక విజ్ఞప్తి అందజేశారు.

ప్రభుత్వంలోనూ, పరిశ్రమలలోనూ తక్కువ జీతాలు తీసుకొంటున్న ఉద్యోగులకు ఇండియా కరెన్సీ ఇచ్చిన పిమ్మట కూడ ఇప్పటి జీతం మొత్తాలనే ఇవ్వాలనే ఉద్యోగం యీ కరెన్సీ ఒక రూపాయి నోట్లనూ, హాలీ చిల్లరనాణేలనూ ఇప్పుడప్పుడే రద్దు చేయక ఇంకా కొంతకాలం చలామణిలో ఉంచి అటు తర్వాత క్రమేణా తీసివేయవలెననీ అందులో వారు ముఖ్యంగా కోరారు.

ప్రతిపక్ష సభ్యుల 'వాకౌట్'

కార్మికులపై జరిగిన లాఠీఛార్జీకి నిరసన తెలుపుటకుగాను హైదరాబాదు శాసనసభ ప్రతిపక్ష కూటమిలోని పి. డి. యఫ్. యునైటెడ్ సోషలిస్టుపార్టీ సభ్యులు 'వాకౌట్' చేశారు.

'వాకౌట్' చేయటానికి పూర్వం యునైటెడ్ సోషలిస్టుపార్టీ నాయకుడు అన్నారావు గవానే గారు కార్మికులపై లాఠీఛార్జి ఫలితంగా రక్తసిక్తమైన ఒక గుడ్డను సభ్యులకు చూపించారు. వెంటనే ఆయనా, ఆయనపార్టీ వారూ బయటికి నడిచారు. వారివెంట పి. డి. యఫ్. సభ్యులుకూడ వెళ్ళారు.

144 సెక్షన్

శాసనసభా భవనం చుట్టూ 500 గజాలలోపల ఊరేగింపులూ సమావేశాలూ జరుపరాదని పోలీసు కమీషనరు నిన్న జారీ చేసిన ఉత్తరువు నేడు ఉపసంహరింపబడింది. జిల్లా మేజస్ట్రేటు 144 సెక్షన్ క్రింద నిషేధాజ్ఞ జారీ చేశారు. ఇది నేటినుంచి రెండునెలలు అమలులో ఉంటుంది.

ఢిల్లీకి హైద్రాబాద్ ఆర్థిక మంత్రి ప్రయాణం

ఉస్మానియా కరెన్సీరద్దువల్ల ఏర్పడే బాధలు కొన్ని ఇబ్బందులను కొంత ప్రభుత్వం వారికి సకలంగా తెలియచేసి, ఆ ఇబ్బందులు లేకుండా చేయడానికి అవకాశం కల్పించవలసిందగా వారిని కోరుటకుగాను ఆర్థిక మంత్రి ఉన్నదు మెల్కోటే గారు రేపు విమానంలో ఢిల్లీ వెళ్లనున్నారని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేటి సాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

ట్రాన్స్‌పోర్టు బస్సులు బంద్

హైదరాబాదు, మార్చి 28 : సైకిళ్లు, కండక్టర్లు సమ్మెకట్టిన కారణ ఫలితంగా హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు బస్సులు ఇవాళ ఉదయం 5 నుంచి 9 గంటలదాకా [illegible] [illegible] [illegible] యూనియన్ వారు [illegible] పించారట.

ఆంధ్రపత్రిక ✶ సారస్వతానుబంధం

1953 సం॥ మార్చినెల 29-వ తేదీ, ఆదివారము

పెద్దకథ —— సీరియల్

చంద్రిక

శ్రీ బుద్ధవరపు వేంకటరత్నం

10

లోకపు విమర్శలకు యుక్తిపూరం వహించక తప్పలేదు. పాఠాలలో దుసుబుపడ్డ కథలలోని అనుభూతులు ప్రత్యక్షంగా చూడడం మొద చెట్టాయి. (బహుసుఖాలలో సుఖం తెలంచేవి, రసేవి, చెప్పేవి సర్వమే అయినప్పటికీ యూనివాలిలో గూడా దాని ఫలితం ఇముడిపోతుంటుంది. కొన్ని సందర్భాలలో మానవుడు కర్తారంగా వ్యవహరించవలసియుంటుంది. విరక్తి కలుగవచ్చునూడా. ఐనా మన పథం నుండి దలంపకూడదు. సేవ చేస్తామను కున్నా పొందే వ్యామోహాలు అనేక కారణాలవల్ల దూరంగా తొలగిపో తూంటాయి. పశ్చాదయాన్ని లేవనెత్తిస్తాయి. దూరమూ, ప్రశాంతి తో కలక్కుట ఆ అవస్థలో మనసు అన్యం కల్పనా కాలేవు.

కాలచక్రం వేగంగా పరిభ్రమిస్తూంది. నూతన సంవత్సరం ప్రవేశం ...

[illegible]

మంచివ వాసు ఘంటసే వాటసిరే, స్వరాపాము స్వర్ణమనివచ్చాయి. ... ఆ వేదన స్వార్థం అధికంగా వుంది. ... మార్గం గాదు యిది. ... నా వెనుక ఏదో వాహనం, పెద్ద రథంతుంటిది వస్తున్నది. ...

[illegible]

ఇల్లాలోస్తేటికి వచ్చింది. "లోస రెవ దే నా వున్నా దేనూ చూడండి" అన్నాను-నాక ఉద్రాశాలో. వాడు తలవూపిరిని "వేదండవారూ, తలుపులు ... పెట్టుబడి వుంది." అన్నారు. ఇంకా ఏవో పూర్తిగా జరవాలేదు-ఇంతలోనే లోపలనుండి ఏదో ఆక్రందనం వినవచ్చింది. ఎవరో వ్యక్తి ... వినుస్తున్నట్లు గుర్తుపట్టాను. ... గుమ్మందగ్గరకు లాగాను.

[illegible]

"పాపం-ఎవరో పాపం" అంటూ ఆమెను స్పృహకలిగించడానికి ప్రయత్నిస్తున్నా. ...

[illegible]



తూర్పు గోదావరిజిల్లా పశు ప్రదర్శనంలో ప్రథమ బహుమతి పొందిన గిత్తలు, ఆ గిత్తల యజమాని, కోనసీమ నారాయణరాజుగారలు ఈచిత్రంలో వున్నారు. శ్రీ నారాయణరాజుగారిగిత్తలు వరుసగా మూడేండ్ల నుంచి ఈ విధంగా ప్రథమ బహుమతి పొందుతున్నవి. తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకాలో తాటిపాక గ్రామంలో క్రిందటి నెలలో యీ ప్రదర్శనం జరిగింది.

రాయలసీమ: మధ్య ఆంధ్ర ప్రాంతం

శ్రీ మంచళ్ల వెంకటేశ్వరరావు

రాయలసీమ: కర్నూలు; బళ్లారి; కడప, అనంతపురం, చిత్తూరుజిల్లాలు: మధ్యఆంధ్ర ప్రాంతం: గుంటూరుజిల్లా లోని పల్నాడు, సత్తెనపల్లి, వినుకొండ, నర్సారావుపేట, ఒంగోలు; నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి; కర్నూలు జిల్లాలోని, కంభం, మార్కాపురం తాలూకాలు.

ఈ నెంటిరెండు క్షేత్ర గతుల ప్రస్తుతం ప్రాజెక్టుల నిర్మాణం కానున్న సమయంలో, ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కానున్న తరుణములో తెలుసుకొనుట ఉచితము. రాయలసీమను అనబడే ప్రాంతం ప్రథమంలో దత్తమండలాలని పేరు. నిజంగా రాయలు ...

[illegible]

కరువుకాటకాలకు గురిఅయ్యే ప్రదేశాన్ని వివరిస్తూ పదరు కమిటీ తాను చేసే సిఫార్సులను అమలు జరిపే నిమిత్తం ఒక బోర్డును ఏర్పాటుచేయవల సిందని సిఫార్సు చేసింది. దుర్భిక్షమండలాల అభివృద్ధి బోర్డు (1941) లో ఏర్పడింది. 1949 డిసెంబరులో రాయలసీమ డెవలప్‌మెంటుబోర్డు అను పేరుతో మార్చబడింది". రాష్ట్రపు సగటు వర్షపాతం 41.04 అంగుళములు. రాయలసీమ సగటు వర్షపాతం 20 (0 30 అంగుళములు-(ప్రాజెక్టులు - తుంగభద్రా ప్రాజెక్టు దీనివల్ల బళ్లారి, కర్నూలు జిల్లాలలో 60000 ఎకరాలు, అనంతపురం జిల్లా పెన్నార్-కృష్ణ ప్రాజెక్టు ... అప్పర్-పెన్నారు ప్రాజెక్టు అనంతపురం జిల్లాకు ఉపయోగము. ... కడపజిల్లాకు ఉపయోగము. గండికోటను త్వరగా ముగిసే ...

మేలువిమర్శమై ప్రాధాన్య మివ్వవలసిన దనియూ, మేజరు ప్రాజెక్టుల విషయమునకూడా (10) పిండ్లకాలములో ఈ జిల్లాల అభివృద్ధికొరకే ప్రభుత్వదృష్టి కేంద్రీకరింపబడవలయుననియు, ఎప్పుడైనను పైనదుల నీటిసంపకము విషయమై సమస్య కలిగినప్పుడు మొదట ... అవసరములను మొదట తీర్చవలయుననియు, ఈ విధానము నెటినుండి యే ప్రభుత్వము అమలు పరుప ప్రయత్నింప వలయుననియూ ఈ కమిటీవారు కోరుచున్నారు :—

ఈ ఒడంబడిక జరిగిన 1937 నుండి నెల్లూరుజిల్లాలలోని ... అభివృద్ధికొరకు, రాయలసీమతో బాటు ... కల్పించబడలేదు, ఆంధ్ర రాష్ట్ర ... ప్రాజెక్టులు, ... నిర్మాణవిషయములలో ... నివారణపనులు, ఇతర సహాయముల సమయములలో, ఎప్పుడూ ఎక్కడ ...

[illegible]

(రెండవ పుటలో చూడుడు)

వాగ్గేయకారక చక్రవర్తి త్యాగరాజస్వామి వచనలు

కళాసాహిత్యముల పరమాశయం


శ్రీ బింకుపల్లి సింహాచలభాగవతార్

శ్రీ త్యాగరాజస్వామి యీ విశ్వ స్వరూపాన్ని పరిశోధించి జీవిత పరమావధికి చేరుకొన్న పురుషోత్తముడు. భారతదేశంలో జీవిత పరమావధిని పొందిన మహనీయులెందరో అవతరించారు. కాని వారి పరిపూర్ణమైన పిదప జీవితమునూర్చియూ పరమావధినిరుదించియూ ... విధానములనుగూర్చియూ తెలిసి తెలిసి చెప్పెదుగా మనకుపదేశించారు. అయినా ... సారసుసరించిన విధానంలో ప్రారంభం అంది ... సమయంలో ...

... ప్రకరణము ఒక ప్రబంధకావ్యము గా రూపొందినట్లు తెలియచున్నది. రామాయణకథా ప్రకరణము లోకానుభవ ప్రకరణము భక్తి ప్రకరణము ... ప్రకరణము తత్వ ప్రకరణము ... ప్రకరణము ... ప్రకరణము ...

[illegible]

(5 వ పుటలో చూడుడు)



ఎరువుతో కలుపుకుని ఆకులుట్టి దిక్కున భూమిని మడులలోకి 8 అంగుళాలు ఎత్తున వుంటాయి. ఒక్కొక్క మడి వెడల్పు 4 అడుగులు. మడికీ మడికీ మధ్య నడవటానికి వీలుగా 1 అడుగు త్రోవ.

జపాను పద్ధతి వరిసాగు

మామూలుగా యకరం 1 కి 20 మణుగుల వరాసరిని పండుతూ వుంటే 1,500,000 ఎకరాల భూమి, హెచ్చుగా యకరం 1 కి 35 మణుగుల వంతున పండటం ప్రారంభించిం దనుకోండి–ఇందువల్ల మొత్తం ఉత్పత్తి 750,000 టన్నులు పెరుగుతుంది. ఇదంతా అంకెలతిమ్మాప అనుకో నక్కరలేదు. నిజానికి 1,500,000 యకరాలనూ జపానుపద్ధతిని సాగుచేస్తే అలాంటి దిగుబడి వచ్చితీరుతుంది.

ఇప్పుడు భారతదేశంలో వరిసాగు క్రింద 75 లక్షల యకరాలు; ఇందులో మూడోవంతు భూమి యేదో రకమైన నీటివసతిని కలిగివుంది.

ఇప్పుడు జపానుపద్ధతి వరిసాగు యేర్పాటు చేయబడుతున్న భూమి మొత్తం 1,500,000 ఎకరాలు; అంటే మొత్తం సాగులోవున్న భూమిలో నూటికి 2 వంతులు మాత్రమే.

అతి తేలికైన ఒక ప్రత్యేకపద్ధతిని అనుసరించి సాగుచేయటంవల్ల జపాను అద్భుతమైన ఫలితాలను సాధించ గలిగింది. వారి ధాన్యోత్పత్తిని గమనించి తక్కిన అన్ని దేశాలవారూ ఆశ్చర్యం పొందవలసి వచ్చింది. జపానువారి అనుభవాలను పరిశీలన చేస్తే భారతదేశం కూడా అలాంటి ఫలితాలను పొందటానికి సావకాశం వుంటుంది. జపానులో ప్రతి అంగుళం పెంచుతూ సాగుచేసుకుంటారు. ఆ పైరులను, తోటమాలి పూలమొక్కలను పెంచటానికి ఎలాంటి శ్రద్ధతీసుకుంటాడో అలాంటి శ్రద్ధతీసుకుంటారు. ఈ పద్ధతి యేమంత కష్టమైనదికాదు. ప్రతి సామాన్య రైతుడూ అనుసరించటానికి తగిన అందుబాటులో వుంది.

దీనిలో నారుమళ్ల పెంపకం మొదటి మెట్టు. పండిన పైరు కోసివెయ్యగానే, భూమి ఇంకా తడి ఆరకముందే, పలుపు దున్నుక, నారుమడికి దుక్కి దున్నుతారు. దున్నటం పూర్తయిపోతే గడ్డ విరిచి, ఆ గడ్డలను పొడిగా నలగగొట్టి వేస్తారు. ఈ మళ్లను మధ్యమధ్య నడవటానికి బాగాలు వదిలిపెట్టే పోలువులు పోలుపులుగా యేర్పాటు చేస్తారు. సాధారణంగా దుక్కి మూడు నాలుగు అంగుళాల లోతుకు దున్నాలి. ఇలాదున్నిన మడిలో యకరానికి 20 టన్నుల అవధికి, పశువుల యెరువులో గాలి, ఈ ఎరువును మట్టి బాగా కుళ్ళిపోయేట్టు కలిపి వెయ్యాలి. ఇలా తయారైన మడి మామూలు పొలం మట్టానికి 2 లేక మూడు అంగుళాలు యెత్తున వుండాలి. యిలాటి మూడైన మడిమీద పల్చగా ఒకవరుస కంపోస్టుయెరువు పరచాలి. దీనిపై నారుమొక్కల వేళ్లు పైభాగానికి వ్యాపించే స్వభావంవున్నప్పటికీ, నారుతీసే టప్పుడు వేళ్లు తెగిపోకుండా తేలికగా ఊడిరావటానికి వీలవుతుంది. ఈ కంపోస్టు యెరువుమీద మళ్లీ ఒకవరుస [illegible]

వరిసాగు విధానంలో జపానుపద్ధతికీ, తెలుగు జిల్లాలలో అనుసరించేపద్ధతికీ మూలవిధానంలో పెద్ద తేడాయేమి లేకపోయినా, విత్తనాల సేకరణలోనూ, నారు మళ్ల పెంపకంలోనూ, ఊడుపులోనూ, జపాను వారు, మనకంటే కొన్ని ప్రత్యేక జాగ్రతలు తీసుకుంటున్నట్లు కనిపించుతున్నది. అందుచేత తెలుగురైతుల పరిశీలనకు యీ వ్యాసాన్ని ప్రకటించుతున్నాం.

—సం.

యొక్క భూమిని సాగుచెయ్యటానికి సరిపోతుంది. మామూలు 8 సెంట్ల నారుమడిలో 6 సోలలు విత్తులు చల్లి నారు పెంచితే ఒక యకరంభూమి ఊడవటానికి సరిపోతుంది. ఈ విత్తనాలను చాళ్లుచాళ్లుగా చల్లాలి.

శ్రేష్ఠమైన విత్తనాలను సేకరించాలి. వీటిని చక్కగా చెరిగి, జల్లించి శుభ్రం చేసుకోవాలి. నీటితొట్టెలో వేసి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలపాలి. నీటి తొట్టెను బాగా [illegible]

పారవేసి నీటి అడుక్కు దిగిన గింజలనే ఉపయోగించాలి. ఈ విత్తనాలను జపాను రైతులు ఒకటి రెండు వారాల వరకూ నీటిలోనే నానబెట్టి వుంచుతారు. కొద్దిగా మొలకలెత్తిన గింజలు చల్లితే వెనకా ముందూ అవకుండా నారంతా ఒకే రకమైనది తయారవుతుంది.

నారు మళ్లను ముందుగానే పరిశుభ్రం చేస్తాం గనుక కలుపుబాధ యెక్కువ వుండదు. అయినా నారు పెరిగేలోగా ఒకటిరెండు సార్లు కలుపు తీయవలసి వుంటుంది. మొదటి సారి కలుపు తీసిన అనంతరం ఒక వరస ఎరువు వెయ్యాలి. సంతృప్తికరమైన అభివృద్ధి కనుపించకపోతే మరోక పర్యాయం వెయ్యాలి.

ఊడుపు

నారు బాగా పెరిగిన అనంతరం చక్కగా నీరుపెట్టి వేళ్లు తెగిపోకుండా జాగ్రత్తగా తియ్యాలి. ఈ నారును చాళ్లు చాళ్లుగా ఎడమెడంగా నాటాలి. పైరు పెరిగిన అనంతరం కూడా ఈ పాయలమధ్యగా మనిషిపోయి మొక్కలను తాకటానికి వీలుగా ఉండాలి. వరుసకూ వరుసకూ 12 అంగుళముల వరకూ ఖాళీవుంచవచ్చు.

జపాన్ రైతుకు ఊడుపు పండుగ దినం. ఇంటి యిల్లాలు కొత్తబట్ట కట్టుకుంటుంది. పాటకొలలు మొదలుపెడతారు. పిల్లలు కూడా వచ్చి ఉల్లాసంగా తల్లిదండ్రులతో పాటు ఊడుపు ఊడు [illegible]

మూలంగా మనం నాట్లు వేసేటప్పుడు ఎక్కువ సంఖ్య మొక్కలను కలిపి నాటుతాం. జపానీయులు అలాకాదు. ఆరు మొక్కలకంటే యెక్కువగా కలిపినాటరు. బాగానుబట్టి కట్టివెర గాలంటే పిరైనన్ని తక్కువ సంఖ్య మొక్కలను కలిపినాటాలి.

నాట్లు రెండుమూరాలు పెరగనిచ్చి కలుపు మొక్కలన్నిటిని పూర్తిగా తీసివెయ్యాలి. అప్పుడు నాడు పౌనుల అమోనియం సల్ఫేటును, నాలుపౌనుల సూపర్ ఫాస్ఫేటుతో కలిపి దుబ్బు దుబ్బు చుట్టూ చల్లాలి. పైరు పెరుగుతున్న కొద్దీ దుబ్బుదుబ్బు సందుమా గుప్పతిప్పుతూ వుండటం మంచిది. కాని పైరు పెరిగి పొట్ట తోడిగే సూచన కనుపించగానే ఇక దాని జోలికి పోగూడదు. అనంతరం పైరుతో ఎట్టి జోక్యం కల్పించుకున్నా పంట తగ్గుతుంది.


ఈజాగ్రత్తలన్నీ చక్కగా పాటించి నీరూ, ఎరువూ కొదవలేకపోతే పుష్కలంగా పంటపండుతుంది.

బొంబాయి ప్రాంతంలో ఈజపాను పద్ధతులు అవలంబించితే మంచిఫలితాలు వచ్చినై. దాన్ని తేలికగా దేశవ్యాప్తంగా అమలు జరుపవచ్చునని అనుకుంటున్నారు.

జపానుపద్ధతిని అవలంబించితే తేలికగా యకరానికి 40 మణుగులు ధాన్యం పండిన ప్రయోగాలున్నయ్.



విత్తనాలను పరిశుభ్రం చేసే విధానం. నీళ్ల తొట్లో పోసి, కుదిపితే తాలుగింజలు పైకి తేలి బరువుగల మంచి విత్తనాలు అడుక్కు దిగుతాయి.



చాళ్లు చాళ్లుగా వేయడం తేలికగా వుంటుంది.

రాయలసీమ: మధ్య ఆంధ్రప్రాంతం

(7 వ పేజీ తరువాయి)

ఒడంబడికను గురించి మాట్లాడినము, తీర్మానాలు చేయడం జరుగుచున్నది. ఇది చాలా అన్యాయము. నెల్లూరు మెట్టతాలూకాలు ఒడంబడిక నాటికి (1937) రాయలసీమతోబాటు సమ్మానమని యెగదా దానిలో చేర్చకలిగింది. ఇప్పుడు పేరియోగక్షేమాలను విస్మరించడం సవతిపిల్లల ప్రేమ మాదిరిగా వుంది. ఆంధ్రదేశ అగ్రనాయకులచే నిర్ణయించబడిన శ్రీ బాగ్ ఒడంబడికను సక్రమముగా ఆచరించుటలేదు. గనుక ఈ ఒడంబడిక నిర్లక్ష్యం చేయబడినదని ఖండితముగా చెప్పుచున్నాను. ఇందుకు కారణభూతు లెవ్వరో ప్రజలే నిర్ణయించగలరు.

రాయలసీమ కన్న మధ్య ఆంధ్ర ప్రదేశము భూసారములో వర్షపాతములో ప్రాజెక్టులలో ఇంకా ఇతర వసతులలో అభివృద్ధిలో యున్నదని ఎవ్వరైనా చెప్పగలరా? ఆంధ్రదేశ అగ్రనాయకులచే సృష్టించబడిన శ్రీ బాగ్ ఒడంబడికను అతిక్రమించి, రాయలసీమకు వసతుల నిరాకరణాదికములు ప్రారాన్యత, అఖిలభారత కాంగ్రెస్ అగ్రనాయకులతో కూడిన భారత ప్రభుత్వ అధికారులచే నియమించబడిన ఖోస్లాకమిటీ నివేదిక తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఖోస్లా కమిటీ నివేదిక ప్రకారం ముందుగా నిర్మించ వలసిన నందికొండగాక, సిద్ధేశ్వరం రిజర్వాయరును నిర్మించమని రాయలసీమ వారు కోరడం ఎంతన్యాయంగా వుంది. ఈ ఫిబ్రవరిలో కర్నూలులో మంత్రి శ్రీ ఎన్ రంగారెడ్డిగారు బహిరంగ సభలో ఇలా చెప్పారు. "నంది కొండ ప్రాజెక్టును ముందు నిర్మించాలని నర్వాత్మ యావత్తు ప్లానుకు సర్వ సిద్ధంగా వున్న సిద్ధేశ్వరం ప్రాజెక్టును తర్వాత నిర్మించాలని, అతర్వాత కడప–కర్నూలు కాలువను పునర్నిర్మించాలని ఖోస్లాకమిటీ సిఫార్సు చేయుటలో న్యాయం ఎక్కడ వున్నది? సిద్ధేశ్వరం ప్రాజెక్టును ముందుకట్టాలని రాయలసీమ ప్రజలు తీవ్రమైన ఆందోళన చేస్తే తప్ప రాయలసీమ విముక్తి కాదు." ఈ మాటలలో న్యాయం ఎక్కడవున్నది? వీరి వాదనలు బాగాలేని, నాగార్జున సాగర్‌కు ఇదివరకు మద్రాసు స్టేటు ఇచ్చిన తీర్పులను, నిర్ణయములను ఏ విధంగా కట్టుబడి వుండాలో ఆలోచించాలి. ఈ సమస్యను [illegible] బట్టి వాటిని సక్రమముగా ఆచరించవలసిన దిగా ఆదేశించి, జరుగుచున్న చేయాల్సిన అన్ని విషయాలలో ప్రజ[illegible]

లకు మార్గదర్శకులు:– ఒకవంక, కృష్ణానది జలాన్ని ఆంధ్రేతర ప్రాంతములకు తీసుకొని పోకూడదంటూ కృష్ణా పెన్నార్ వల్ల రాయలసీమకు నష్టమని ఆందోళన చేసి, మరొక్కసారి ప్రతిఘటించియూ, మరొకవంక ఇప్పుడు ఖోస్లాకమిటీ యిచ్చిన తీర్పును వ్యతిరేకించడం ఆంధ్రులకే సాదరాంధ్రుల సౌభాగ్యమును గురించి ఆలోచించక, మద్రాసు [illegible] పరిపాలన మనలో మనం అభిప్రాయభేదాలు కలిగించుకొని, ఆంధ్రప్రజలకు ఉపయోగించే నందికొండ ప్రాజెక్టు యొక్క, సముచిత స్థానాన్ని వ్యతిరేకించడంలో న్యాయం ఎక్కడ వుంది? ఈ ప్రజల పాట్లకోస్తునట్టుకదా ఇదంతా పోరాడవలసిన ఆవశ్యకత.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

మార్చి 29 వ తేదీ మొదలు ఏప్రిలు 4–వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (మీనం) కుజ–గురువులూ–వక్ర శుక్రుడూ (మేషం), బుధుడూ (కుంభం) వక్రశని (తుల) రాహువు (మకరం), చంద్రుడు (సింహ, కన్య, తుల వృశ్చికాల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

31–రవి రాహు (త్రికోణదశ) 1. బుధ (బుధాష్టకం) 3. కుజరాహు (కేంద్రం), 4. రవిహర్షల్ (కేంద్రం)

మార్కెట్టు మార్పులు

ముఖ్యగ్రహ వేధలూ – గ్రహయోగములూ 30 వరకూ–వెండిబంగారములూ –వాటాలనూ స్వల్పతేజీలో యుంచుతవి. 3, 4 ల్లో అన్ని వాయిదా వ్యాపారాలలోనూ మందం అగపడుతుంది. 31, 1, 2 లలో గమనించిలన్ని సామ్ముల్లోనూ వెండిబంగారములూ –అముదాలూ–వాటాలూ అమ్మకం వారంతంలో కొనడం లాభకరం.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1–వ పాదం)

ఈవారంలో బుధ–శుక్రులుమాత్రం అనుకూలురు. క్రూరబలం ఎక్కువగా యున్నా అన్యోన్య వేధలు మీకు అపకారం కలుగనివ్వవు–ఫలితం మిశ్రమంగా యుంటుంది. ఇతరులవల్ల అపకారం కలుగునేమో యను సందేహం కలుగుతుంది. లాభంలేని ప్రయాణాలు చేస్తారు–ఇరుగుపొరుగు పరిస్థితులు విసుగుకలిగించగలవు. కాని వృత్తి ఉద్యమాల్లో శత్రువుమీద విజయం సాధిస్తారు. ఉద్యోగం సాఫీగానడుస్తుంది. స్పెక్యులేషన్ అనుకూలించదు. ప్రయాణానికి–పెట్టుబడులకూ 30, 31 అనుకూలం.

వృషభం (కృత్తిక, 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో, రవి, బుధ–శుక్ర శనులు అనుకూలురు. ముఖ్యగ్రహబలం అనుకూలంగా యున్నందువల్ల శ్రద్ధతో ఉద్యోగవృత్తులు జరుపగలుగుతారు. ఆరోగ్యం మేలుగా యుంటుంది. జరిపిన వ్యవహారాలు అనుకూలంగా నడవడంవల్ల సంతృప్తికలుగుతుంది. కాని కుటుంబంలో ఎంత జాగ్రత్తగా యున్నా ఎవరికో ఒకరికి అనారోగ్యం–లేక అసంతృప్తికరమైన పరిస్థితులూపలునూపలుగుపుతవి. ప్రయాణానికి–పెట్టుబడులకూ 1, 2, అనుకూలం.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర) పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి, బుధ, గురు, శుక్ర, కుజులు అనుకూలురు. చూడడానికి గ్రహబలం అనుకూలంగా అగపడుతుందేగాని, అన్యోన్య వేధలవల్ల ఫలితం సంతృప్తికరంగా యుండదు. 3 ఉదయంవరకు అందుబాటుకు వచ్చిన వ్యవహారాలు వెనుకకుపోతవి. 3–4 ల్లో స్పెక్యులేషన్ పెట్టుబడులూ లాభించకలవు. సంఘ వ్యవహారాలకు దూరంగాయుండడం మంచిది. ఆరోగ్యం కుటుంబపరిస్థితులూ గతివారంలో కన్న మేలుగాయుంటవి.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కుజ, బుధ, శుక్రులు అనుకూలురు. ముఖ్యగ్రహబలం అనుకూలంగా లేకపోయినా– అన్ని వ్యవహారాలలోనూ సుముఖత కలుగుతుంది. ఇది శుభసూచన. ఆరోగ్యం గతివారంలోకన్న మేలుగా యుంటుంది. ఆర్థికంగా చలామణి పెరుగుతుంది. లోపాలు కొంతవరకు పూడ్చుకొన కలుగుతారు. సందేహాలు తగ్గుతవి. ధైర్యంకలుగుతుంది. పరిస్థితులకూ, ప్రయాణానికి 29, 30, 31 అనుకూలం.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో గురు, శుక్ర, శనులు అనుకూలురు. మీ ముఖ్యవ్యవహారాలలో ఎక్కువ జాగ్రతను చూపవలసిన రోజులు యివి. రాజకీయాదులలో స్వజనం కల్పనలతో కలతపడం, లేక నూతన మిత్రులు చేరడం జరుగుతుంది. పదిమందిలో మాట చలాయించుకోవడానికి ముందు పరిస్థితులుగమనించడం అవసరం. కొన్ని మార్పులను ఎదురుచూడక తప్పదు. ఆరోగ్యంకొంత తగ్గుతుంది. పరిష్కారాలూ, పెట్టుబడులూ అపడం మంచిది.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో బుధ, శుక్రులు అనుకూలురు. ప్రస్తుతం మీఅభివృద్ధికేసి ర్వని బాకే ఎక్కువ. ఆర్థికంగాచిక్కులు పేచీలువదలవు. ఆరోగ్యం కొంత మేలుగా యుంటుంది. లాభించగల ప్రయాణాలు చేస్తారు. మిత్రులుసకలస్తారు. సంఘవ్యవహారాలు సుముఖంగా యుంటవి, కుటుంబంలో ఆరోగ్యం సరిగాయుండదు. అకస్మాత్తు కలహాలకూ, పెద్దచిక్కులకూ అవకాశాలు కలుగుతవి. 29, 30 ప్రయాణం, 3, 4 పరిష్కారాలూ జరపడం మంచిది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి, గురువులుమాత్రం అనుకూలురు. గ్రహస్థితులు మిమ్ము ఎటూకదలనివ్వవు. ఏ వ్యవహారాన్నీ సంతృప్తికరంగా ఉత్సాహం చురుకు కలిగి జరుపలేకపోతారు. వ్యాపార, వృత్తుల్లో ఆతురతా, భయం, అజాగ్రత్త విశ్రాంతినివ్వవు. మానసిక విశ్రాంతిలేనందువల్ల జీర్ణకోశం సంతృప్తికరంగా పనిచేయదు. ఇవికాక ఇరుగుపొరుగులు కలహాలకులాగడం కూడా జరుగుతుంది. పెట్టుబడులూ– చలామణీ నిలకడగాగతివారంలో లాగే యుంటవి. పరిష్కారాలు అపడం మంచిది.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో కుజుడు మాత్రం అనుకూలుడు. అనుకున్న ప్రయాణాలు నిర్విఘ్నంగా జరుగుతవి. వ్యాపారం ఆశాజనకంగాయుంటుంది. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో మధ్య ఆటంకాలు కలిగినా చివరకు అనుకూలత కలుగుతుంది. స్వయంగా ఆరోగ్యం మేలుగానే యుంటుంది. కానికుటుంబంలో బిడ్డల ఆరోగ్యం తిన్నగా యుండదు. ఎదురుచూచే మార్పులు రావు. 29, 30 ప్రయాణం లాభకరం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో గురుశుక్రశనులు అనుకూలురు. మీ ఆలోచనలు కార్యరూపంలో యుంచడానికి తగిన అవకాశములు యేర్పడుతవి. ఈ వారంలో తప్పితే ముఖ్యగ్రహం గురువు ప్రతికూలుడు. వలుతురుండగానే చక్కపెట్టుకోవడం మంచిది. కలిగిన అవకాశములను గ్రహించడం. అంతతో తృప్తిపడడం మంచిది. వారాంతంలో ఆప్తులను గురించి కొన్ని అశుభవార్తలు వింటారు. ఆరోగ్యం కూడా కొంత తగ్గుతుంది. వృథా ఖర్చులు పెరుగుతుతవి.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో రవిమాత్రం అనుకూలుడు. ముఖ్యగ్రహానుకూలత మీకు ఎక్కువగా అగపడకపోయినా చేసే ప్రతిపనినీ ఆత్మవిశ్వాసంతో జరపడం వల్ల చివరకు మేలే మీకు కలుగుతుంది. మీ మనస్సును మాత్రం యితరులకు పట్టివ్వకుండా చూడడం అవసరం. ఆరోగ్యం కూడా గతవారంలోకన్నా మేలుగా యుంటుంది. శుభపుణ్య కార్యాలు శ్రద్ధతో జరుపుతారు. విశ్రాంతి తగ్గుతుంది. వారాంతంలో ప్రయాణం పరిష్కారాలూ జరుపండి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజశుక్రులు మాత్రం అనుకూలురు. ముఖ్యగ్రహబలంయింకా మీకు అనుకూలంగా లేదు. మీరాశియితర రాసులకన్నా బలహీనమైనది. మీరు ఆధ్యాత్మికబలాన్ని పెంపొందించుకోవలసినప్పుడే విజయం అకాగలరు. అది సులభమైంది కాదు. కుటుంబంలో ఆరోగ్య ఆర్థికచిక్కులు ఎక్కువగా యుంటవి. ఖర్చులు ఒకటికి పదిగా పెరుగుతవి. ఓర్పు వహించవచ్చే గోజులు యివి. ప్రయాణం స్పెక్యులేషన్ పెట్టుబడులూ అపడం మంచిది.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో గురు శుక్ర రాహువులు మాత్రం అనుకూలురు. ప్రస్తుత గ్రహబలం ఎక్కువ కీడుకుగాని మేలుకుగానీ అవకాశం యియ్యదు. పరిస్థితులు సాఫీగా నడుస్తవి. ఆరోగ్యం కొంత తగ్గుతుంది. నడవడలో పెనుకులుగానీ గాయాలు కానీ కలుగవచ్చు. మనస్సు తిన్నగా యుండదు. తీవ్రమైన ఆలోచనలు చేస్తారు. ప్రయాణం పెట్టుబడులూ ఈ వారంలో ఆపడం మంచిది.

త్యాగరాజస్వామిరచనాలు

(7 వ పేజీ తరువాయి)

ర్థమును "దారిని తెలిసికొంటి" యని "నాన్యః పంథా అయనాయ విద్యతే" యనే వేదవాక్యమును "ఎందరో మహానుభావులు" యని "యేకే చాస్మచ్ఛ్రేయాంసో" యనే యుపనిషద్వాక్యమును "విడెజాలదురా నామనసు" యని "మనోహి జన్మాంతర సంగతిజ్ఞం" యనే కాళిదాస మహాకవి వాక్యమును "గురులేక ఎటువంటి గుణికి" యని "ఆచార్యో అంతేవాసిన మనుశాస్తి" యనే ఉపనిషద్వాక్యమును "మనసు విషయనట విటులకొసంగితే" యని "మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః" యనే మహావాక్యమును, "ఎంతుకు పెద్దలవలె బుద్ధీయవు" యని "మహాజనా యేనగతిస్స పంథా" యనే మహాభారత వాక్యమునూ, మనసు నిల్ప శక్తిలేకపోతే" యని "యోగశ్చిత్తవృత్తి నిరోధః" అనే పాతంజలి యోగశాస్త్ర వాక్యమును, "మనసులోని మర్మమును తెలిసికో మానరక్షకా" యని "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః" యనే వేదవాక్యమును, "ఇంతసౌఖ్యమని నేచెప్పజాల ఎంతో ఏమో ఎవరికి తెలుసును" యని "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ ఆనందం బ్రహ్మణో విద్వాన్" అనే యుపనిషద్వాక్యమును "భజనపరులకేలకలుగు దండపాణిభయము" అని "పరంమృత్యో అనుపరేహి పంథాం" అనే వేదవాక్యమును "మోహ కము నీపై యనురాగము గానీ" యని "అప్సరా ఇప చయా మేధా గంధర్వేషు చయన్మనః" యనే వేదవాక్యమును. "మనరాజనాసురిని బాధకోర్వజాలక విభీషణుడు మొరపెట్టితే మదిలోన నీకాలయ సమేటికి" యని అభిచేస్నుదురాచారో భజంతే మామనన్యభాక్" అనే గీతావాక్యమును. "ఎంతరాని తనకెంతపోనీ" యని "సమదుఃఖే సుఖే భూత్వా లాభాలాభౌ జయాజయౌ" యనే గీతావాక్యమును, "నాపేరా రైనను మనసా ఆడినమాటలు తప్పడనుచు" యని "సత్యేన వాయూ రావాతి సత్యేన ఆదిత్యో రోచతే" యనే యుపనిషద్వాక్యమును "సీమలో (బహ్మలో) శివకేశవాదులలో" యని "అణోరణీయాం మహతో మహీయాం" యనే యుపనిషద్వాక్యము నూకలిపినారు. స్వామికృతుల సాహిత్యము కళా సాహిత్యముల అవినాభావ సంబంధమును వ్యక్తపరచుచున్నది. యీకళా సాహిత్యములు రెండును మానసిక విశ్రాంతిని సమకూర్చు

చున్నవి. మానసిక విశ్రాంతిసుఖమును అనుభవించుటకుస్థిరచిత్తమువసరము. అస్థిరచిత్తముయొక్క అవశ్యకతయూ అయా విధానములూ తిరుచుగా బోధించుచూ వేదకాలంనుండి నేటివరకూ కళలు అనేక విధములుగా వృద్ధిచెందినవి. కళానుభవము వల్ల ఆత్మవికాసము నొందుదును. ఆత్మ వికసించి యున్నపుడు తన స్వార్థమైన హితమునే తప్ప మన స్వాభావమైన యిష్టమును చెల్లనీయదు. స్వతంత్ర్యము వేరు. స్వేచ్ఛ వేరు అనే భేదం చాలామందికి దుర్గమంగావుంది. ఆత్మహిత ప్రవృత్తి స్వతంత్రం. కేవల మానసిక వాంఛా ప్రవృత్తి స్వేచ్ఛ. స్వేచ్ఛవల్ల ప్రమాదం కలుగనున్నపుడు దానినుండి తప్పించడమే విజ్ఞుల యను గ్రహమని మనపట్ల మన బాల్యదశలో మన సంరక్షకుల బాధ్యతియే తార్కాణము. కాబట్టి యిచ్ఛకు బదులుగా స్వతంత్ర్యమైన ఆత్మహితమును గురించు చునట్లుగా కళా సాహిత్యములు చిత్తవృత్తుల నాకర్షించి నిశ్చలతను చేకూర్చును. మన ప్రవృత్తి హితమో అహితమో చూచుకొనుటకైనా తీరికలేని మనశ్చలనలో మనకేమియు బోధపడదు. నిశ్చలత హితాహిత విచారణకవకాశ మేర్పరచి తుదకు నిశ్చయమైన హితప్రవృత్తి యందు ప్రవేశపెట్టును. ఇది ఆశయము మాత్రముగానే మొదటిలో ప్రారంభమగును. అట్టి ఆశయము నిలబడకుండా ప్రపంచ ప్రవృత్తి మరపించుచుండును. కాబట్టి ఆశయము నియమముగాను నియమము వ్రతముగాను పరిణమించినగాని ఫలము ప్రసన్నముగాదు. అందుకనియే కళా సాహిత్యములద్వారా అప్పుడప్పుడు హితప్రవృత్తిని జ్ఞాపకము చేయుటయే విజ్ఞాన మేధావుల ఆశయము. చిత్రలేఖనము శిల్పము కేవల దృశ్యాత్మకమైన సాహిత్యం. గానం శ్రావ్యాత్మక సాహిత్యం. నాట్యం ఉభయాత్మకం. కావ్యంమాత్రం సర్వాత్మక సాహిత్యమని చెప్పక తప్పదు. కావ్యములే లోకమునకు హితాహితములను వ్యక్తపరచి మహోపకారం చేస్తున్నాయి. అట్టి కావ్యములను సర్వజనాకర్షణకొరకు సంగీత సహాయంగా గానం చేయబడినట్లు "ఉదాత్తే నిషాద గాంధారౌ అనుదాత్తే ఋషభ ధైవతౌ స్వరితః ప్రభవా హ్యేతే షడ్జ మధ్యమ పంచమాః॥" అని వేదాంగశిక్షలలోనూ, "ఓమితి సామాని గాయంతి" "ఉద్గాతే ఉక్తసే సామగాయసి" "గాథం యజ్ఞాయ గాతుం యజ్ఞపతయే" "బ్రాహ్మణో వీణా గాథినో గాయతి" "శ్రోయూలా యేత్రదూపం" అనియూ, ధర్మశాస్త్రములలో "వీణావాదన తత్త్వజ్ఞః శ్రుతిజాతి విశారదః తాలజ్ఞ శ్చాప్రయాసేన మోక్షమార్గం సగచ్ఛతి॥" అని యున్నది. వాల్మీకి తన కావ్యమును తంత్రీలయ సమన్వితముగా అయోధ్యలో కుశలవులచే గానము చేయించెను.

శ్రీ త్యాగరాజస్వామి సంగీత సాహిత్య సమన్వయమైన పద్ధతిని వేదకాలంనుండి నేటి వరకు వచ్చుచున్న కళాసాహిత్యముల జీవిత హిత ప్రచారం చేశారు. శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలలోని అర్థవిచారణ చేసినయెడల శ్రీ త్యాగబ్రహ్మోపదేశములు జీవితపరమావధిని చేర్చగలవు.

తిరుపతిలో రాజధాని; విజయవాడలో హైకోర్టు

కృషికర్ పార్టీ శాసనసభ్యుల తీర్మానం

విశాఖపట్టణంలో నూనె పరిశుద్ధి యంత్రాగార స్థాపనకు కాల్టెక్సుతో భారత ప్రభుత్వ ఒప్పందం

25% భారతీయ వాటాధనంతో కొత్త కంపెనీ ద్వారా నిర్వహణ: ఐదు లక్షల టన్నుల ముడి నూనె ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 28 : విశాఖపట్టణంలో నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికిగాను భారత ప్రభుత్వం నేడు కాల్టెక్సు (ఇండియా) కంపెనీతో ఒక ఒడంబడిక వ్రాసుకుంది. ఈ కర్మాగారంలో సాలుకు అదిలో, 5 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ తయారవుతుంది.

ఇప్పుడు ఇండియా ప్రభుత్వం, కాల్టెక్సు కంపెనీలు వ్రాసుకున్న ఈ ఒప్పందం 1951 లో అమెరికన్ స్టాండర్డ్ ఆయిల్ కంపెనీ, బ్రిటిషు బర్మా షెల్ ఆయిల్ కంపెనీలతో వ్రాసుకున్న ఒప్పందాల నమూనాలో నే వుంది.

ఈ ఒప్పందాన్ని అనుసరించి కాల్టెక్సు కంపెనీ ఈ శుద్ధి కర్మాగారాన్ని నడపడానికి వేరే కొత్తగా ఒక ఇండియన్ కంపెనీని ఏర్పాటు చేస్తుంది. వాటా ధనంలో 25% దాకా ధనాన్ని భారతీయులు పెట్టవచ్చు. ఈ వాటాలు క్యూమ్యులేటివ్ ప్రిఫరెన్సు వాటాలుగా ఇస్తారు.

పోతే విశాఖపట్టణంలో ఈ నూనె ...

సౌంతరక్తంతో స్టాలిన్ జీవితరచన!

ఒంగోలు పొగాకు కంపెనీలో అగ్ని ప్రమాదం

గ్రేడింగు హాలు దగ్ధం

ఒంగోలు, మార్చి 27 : నిన్న రాత్రి సుమారు 11 గంటలప్పుడు ఇక్కడి పీట ఎల్ పొగాకు కంపెనీ ఆవరణంలో తాటియాకులతో వేయబడిన గ్రేడింగు హాలు, అందువున్న కొన్ని సామానులు పూర్తిగా దగ్ధమైపోయినవి. అగ్నిప్రమాద కారణం గురించి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

"స్నేహితులుగా విడిపోవడం శ్రేయస్కరం"

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం: గిరిగారి హితవు

మద్రాసు, మార్చి 28 : "ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి నా అభిప్రాయం స్పష్టంగా ప్రకటించాను. ఇంకా ఎక్కువ చెప్పడం ప్రమాదకరం. ఆంధ్రులు తమిళులు సంకుచిత దృష్టిలో ఒకరినొకరు దూషించుకోవడం తగదు. స్నేహితులుగా విడిపోవడం శ్రేయస్కరం." అని భారత ...

మధ్యప్రాచ్యంలోని భారత రాయబారులు

ఢిల్లీ సమావేశ సమాప్తి

నెహ్రూతో శ్రీ సంజీవరెడ్డిగారి చర్చలు

(1 వ పేజీ తరువాయి)

వాంఛానివేదికను అంగీకరించండి

మద్రాసు నగరానికి ఎక్కువ నీటి సప్లయి

పెక్కు జిల్లాలలో శిస్తు బకాయి వసూళ్ల నిలుపుదల

రెమిషన్ ఇచ్చే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రెవెన్యూ మంత్రి ప్రకటన

పెప్సూలో 7 నెలలలో తిరిగి ఎన్నికలు

ప్రజాసభలో అధికమంత్రి దేశముఖ్ సూచన

నోటీసు

రాజధాని సమస్యపై రంగాగారి ప్రకటన

గౌడ అచ్చన్న గారి వివరణ

దేశీయ, విదేశీయ వైద్య విధానాలను మేళవించాలి

నాగపూరు మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో రాజేన్ బాబు ఉద్బోధ

గుంటూరులో పొగాకు రీడ్రయింగ్ యంత్రస్థాపన

—ప్రజాసభలో మంత్రి ప్రకటన

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము, ధర్మసంస్థ, మద్రాసు.

1952-వ సంవత్సరము డిసెంబరు 31-వ తేదిన మూలధన, సొత్తుల సంక్షిప్త పట్టీ.

మూలధనము, అప్పులు.	రు.	అ.	పై.
ఇవ్వవలసిన కౌలులు, నిల్వలు, ఇతర నిల్వలు	2,489	5	6
బాడుగ డిపాజిట్లు, అడ్వాన్సులు	32,934	14	0
డిప్రీసియేషన్ ఫండు	2,756	12	10
ప్రావిడెంట్ ఫండు	19,728	6	5
సెక్యూరిటీ డిపాజిట్లు, అందుపై వడ్డీ	3,254	5	2
రిజర్వు ఫండు	47,166	9	7
ఎండోమెంటు ఫండు, అందుపై వడ్డీ	13,752	0	9
ఇతర బాకీలు	2,164	6	8
ఈ సంవత్సరపు ఆదనపు వ్యయము పోగా మూలధనము	24,12,400	4	4
మొత్తము రు.	25,36,646	1	3

సొత్తులు, ఆస్తులు.		రు.	అ.	పై.
స్థిరాస్తులు		20,64,782	15	3
వాహనములు.		42,339	12	1
ఆభరణములు		70,782	4	9
వెండి, ఇత్తడి పాత్రసామానులు		18,492	9	5
ఫర్నిచరు, ఎలక్ట్రిక్ ఫిట్టింగ్ వగైరా....		63,890	2	3
రావలసిన అద్దెలు, ఇతర బాకీలు		30,570	7	0
గవర్నమెంటు పత్రములు, బ్యాంకి డిపాజిట్లు:—				
సైకొత్త	1,92,147-3-0			
ఇతరము	35,893-8-2	2,28,040	11	2
నిల్వ రొక్కము, బ్యాంకి		10,797	2	4
మొత్తము రు.		25,36,646	1	3

COMMITTEE OF MANAGEMENT

Messrs B. Purushotham & Co.,
Chartered Accountants&Auditors.
C. Subbiah Chetty, B.A.,
Secretary.
K. V. Venkatachalapathi,
Accountant.
MADRAS, 28-3-53.

1. Sri Collah Venkata Cunniah Chetty, Dharmakartha & President.
2. Sri V. Emberumanar Chetty, Proprietor, Messrs. Hoe & Co., Madras
3. Sri Guntur Narasimha Rao, Councillor, Corporation of Madras.
4. Sri Sathrasala Venkataram, F. C. I., F. Com., Sc. A., J. P.
5. Sri G. Namberumal Chetty, B. A., B. L., Advocate.
6. Sri A. Cunniah Chetty, Assistant Engineer, Port Trust, Madras.
7. Sri Sundur Narasimhulu Chetty, Manager, Andhra Patrika.

పురుషుడు స్త్రీగా మారిన విచిత్రగాథ

మిస్ క్రిస్టినీజార్గిన్ సన్ స్వీయచరిత్ర

3

(గత సంచిక తరువాయి)

జీవితంపాటుగనా స్త్రీగా బ్రతకాలని నా హృదయంలో ఈ సంఘర్షణ యేమిటో నాకు అర్థం కాలేదు. దీని అంతు తెలుసుకోవాలని నిర్ణయం చేసుకున్నాను. న్యూయార్క్ లోని ఒక పెద్ద విశ్వవిద్యాలయంలోని వైద్యశాస్త్ర గ్రంథాలయంలో జల్లిపడ్డాను; గ్రంథం తరువాత గ్రంథం తిరగవేయటం ప్రారంభించాను. 'హార్ మోనులూ,' గ్రంధులూ వాటి ప్రభావాలూ, వీటికి సంబంధించిన వివరాలనిచ్చే అనేక గ్రంథాలు చూచాను. దాంతో శారీరక, మానసిక పరిస్థితులు అలా వుండటానికి గల కారణాలు కొంతకొంతగా అర్థం చేసుకోగలిగాను. ఇది చాలా దుర్ఘటమైన చదువే అయింది; వీటికి సంబం [illegible]

ఒక అఘాయిత్య కార్యక్రమానికి పూనుకున్నాను. నా దివ్యరూపమాత్రం అలాంటిదానికి యెప్పుడూ పూనుకోకండి. చాలా ప్రమాదకరం. స్త్రీ తత్వానికి దోహదంచేసే కొన్ని 'హార్మోనులు' సంపాదించి, అయిన కాడికి త్రాగటం మొదలుబెట్టాను. శరీరంలో భరించరాని కల్లోలం బయలుదేరింది. భయమేసిపోయింది. ఆ భయంలో జనికితో ఇలా తీసుకొన్నానని చెప్పాను. ఇనీడ్ ఒక డాక్టరుగారి భార్య; అవిడ నాతోపాటు ఆసాంకేతిక విద్యాకేంద్రంలోనే శిక్షణ పొందుతోంది. "నువ్వు ఒకసారి మాయింటికొచ్చి మా ఆయన సలహా తీసుకో" అన్నదావిడ, వాళ్లు న్యూజెర్సీలో వుంటున్నారు. వాళ్ళ యింటికి వెళ్లాను.

చెప్పాను. ప్రక్కను మరో బల్లదగ్గిర కూర్చుని భోజనంచేస్తున్న ఒక పెద్దమనిషి నా కెలివితక్కువ చూసి చిరునవ్వు నవ్వాడు. "ఉమానుగాలి తేని ఓసి అటూ యిటూ ఊగిన లావే టప్పుడు, బల్లమీద నామాను క్రిందికి దొర్లిపోకుండా వుండటానికి ఆ లా తడిపక్ష చేస్తారులెండి" అని తెలియజెప్పాడు.

[illegible]

(సశేషం)

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

ఉన్నవలక్ష్మీనారాయణ గారు

రాజకీయబాధితులకు భూములిచ్చే విషయంలో రాష్ట్రప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టమయింది. భూములిల్లా కొంతధనం సంపాదించడమే ప్రభుత్వ వైఖరిగా కనిపిస్తున్నది ఈ విషయం ఏదో ఒకవిధంగా తేలిపోయిందిగదా ఇంకా యీ ప్రచారం ఎందుకని కొందరనవచ్చు. రాజకీయ బాధితులకు కొంతజీవనోపాధి కల్పించబడమేనా ప్రచారం యొక్క ఆశయంకాదు. స్పష్టమయినా, ధర్మబద్ధమైన ఈ విషయంలో ప్రభుత్వ ధోరణులలో హృదయ పరివర్తనం కలిగించటం కూడా నా ధర్మమని భావిస్తున్నాను. [illegible]

ఈ సమస్యా పరిశీలనకు విచారణ సంఘాలు ఏర్పరచాలుగదా న్యాయం జరగదా అని కొందరనవచ్చు. జరుగక పోవచ్చు. రాజకీయ వేత్తలకు ఆ సంఘాల లొంగి పోవచ్చు. ఇదివర కెన్నడు దున్నని భూములలో కూడా చాలాకాలంనుంచి వ్యవసాయం చేస్తున్నామని కొందరంటున్నారు.

గ్రామాధికారులు గాని, తదితర చిన్న వుద్యోగులు గాని మనకు సహాయపడక పోవచ్చు ఎందుచేతనంటే ధనమూలమిదం జగత్ కనుక ఈ సంఘాల పరిశీలనలన్న యీ భూములు కేలం వేయాలనే నిర్ణయించవచ్చు

ఈ భూములలో కొన్ని పరిష్కృతి సులు, మరికొన్ని అపరిష్కృతములు అని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ మొత్తం వీటన్నింటినీ వేలం వేయించాలని నిర్ణయించవచ్చు. అయితే కొన్ని సందర్భాలలోని భూములు పరిష్కృతి [illegible]


సినిమా

నగరంలో సినిమాలు


థియేటర్	చిత్రం	
పారగన్, ప్రభాత్, కామధేను, లక్ష్మి	పరుగుగిత	(అరవం)
శ్రీకృష్ణా, చిత్రా, సరస్వతి	'బాపు'	,,
రాజకుమారి, సయాని	'ప్రై హోం'	,,
కాసినో	'ఏ సైపరుంపాడు'	,,
మహారాణి	కూలియార్	,,
గెయిటీ, తింగం	మదన కామాక్షి	,,
బ్రాడ్వే	వురంగ్ బూ	,,
పన్	చిన్నదొరై	,,
సినిమా సెంట్రల్	రంభ ప్రేమ	,,
స్టార్	'ఆన్'	(హిందీ)
న్యూఎల్ఫిన్ స్టన్	ఝాన్సీకీరాణి	,,
వెల్లింగ్టన్	'మంజీర్'	,,
అశోక్	అప్సియానా	,,
సెలెక్ట్	హైదరాబాద్ కీ నాజ్నీన్	
మిడ్ లాండ్	కోపాడిస్	(ఇంగ్లీషు)
మినర్వా	ది జేబ ఎక్ప్రెస్ ష్టుడ్ స్టిల్	
న్యూ గ్లోబ్	టో బ్రాపునస్	,,
రాక్సీ	ది బ్రిగాండ్	,,
ఓడియన్	మింటూ హాటెల్	,,

కృష్ణఆనకట్ట మరమ్మతుల వివరాలు చూపే చిత్రం


విజయవాడ, మార్చి 25: కాంతి కార్యక్రమం [illegible] శ్రీ వి. వి. గిరిగారికి [illegible] 'కృష్ణ ఆనకట్ట గండి' [illegible]




చెన్నపట్నంలో జేంచేసిపున్న శ్రీ కపాలేశ్వరస్వామివారి వార్షిక మహోత్సవం: అధికారనంది ఊరేగింపు.



గుంటూరు జిల్లా పంచాయతీ సంస్థ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా యెన్నికయిన నండ్యాల సూర్యనారాయణరావుగారు.



పశ్చిమ గోదావరిజిల్లా సహకార సెంట్రలు బ్యాంకు నూతనాధ్యక్షులుగా యెన్నికయిన శ్రీ జన్నాబి లక్ష్మయ్యగారు.



రోహిణీ వారి "ప్రతిజ్ఞ" లో ఒక సన్నివేశంలో జయలక్ష్మి, లక్ష్మయ్య చౌదరి మున్నగువారు.



నిడుబ్రోలులో శ్రీ ఎన్. జి. రంగాగారి ఇంట ఈ నెల 18వ తేదిన చిరంజీవి కుమార్ కు మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ అక్షరాభ్యాసం చేస్తున్నప్పటి ఫొటో.

అఖిలభారత ప్రజానాట్య మండలి సభలు

బొంబాయి, మార్చి 28: ఏప్రిల్ 6వ తేదీనుండి 12 వరకూ అఖిలభారత ప్రజానాట్యమండలివారి నిడివ వార్షికోత్సవం బొంబాయిలో జరుగనున్నది. శ్రీ ఉదయశంకర్ ఉత్సవ ప్రారంభం చేస్తారు. బొంబాయి, కలకత్తా, మదరాసులలోని ఫిలిం ప్రముఖులు ఉత్సవంలో పాల్గొంటారు.

వివిధ ప్రాంతాలనుండి హాజరయ్యే సుమారు 600 మంది నటీనట ప్రతినిధులు ప్రజానాట్యమండలి ఉద్యమాలకు సంబంధించిన అనేక సమస్యలను చర్చించి కొన్ని తీర్మానాలు చేస్తారు.

ఉత్సవ సందర్భంలో జానపద సంగీత, నృత్య ప్రదర్శనాలు, శాస్త్రీయ సంగీత, నృత్య ప్రదర్శనాలు, ప్రసిద్ధ భారతీయ చిత్రకారుల చిత్రలేఖన ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడు [illegible]

జెనీవా సంప్రతింపులపై గ్రాహం నివేదిక

వచ్చేవారం ప్రకటితమయే సూచన

సమితి, మార్చి 26: కాశ్మీర్ తగాదా మధ్యవర్తి డాక్టరు ఫ్రాంక్ గ్రాహం గతమాసం జెనీవాలో [illegible]



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.